VISALAANDHRA, VIJAYAWADA-4. Phone. 376 * * * Regd No. H- 203

విశాలాంధ్ర

సంపుటి 14 సంచిక 46] విజయవాడ * 29-4-1964 బుధవారం [4 పేజీలు 7 న.పై.

గుణము లక్షణాడుములు సుపయోగించు సాధారణము పాకెట్టు పెద్దపు తీపు ఉమ్మ
సంజీ గూడు పంథపాడ
సమ్మకమైన ఆయుర్వేద ఔషధములు
ఆల్‌మంతో నరముల బలహీనతకు
ఓజోలా ఆరోగ్యమును వృద్ధిపరచును
బంగారములకు బైలదూ
మీ స్టాకిస్టులుగా నుండుటకు మీ కిష్టమేనా?

రాజ్యాంగచట్టం 18 వ సవరణ బిల్లు ఉపసంహరణకు ప్రభుత్వ నిర్ణయం

లోక్‌సభలో న్యాయశాఖామంత్రి ప్రకటన

ప్రాథమిక హక్కులను హరించే చర్యను అన్నిపార్టీలూ వ్యతిరేకించిన ఫలితం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27

రాజ్యాంగచట్టం 18 వ సవరణబిల్లును ఉపసంహరించుకోవాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించినట్లు న్యాయశాఖామంత్రి శ్రీ సేన్ నేడు లోక్‌సభలో హర్షధ్వానాలమధ్య ప్రకటించారు.

బిల్లుపై లోక్‌సభలో ప్రభుత్వం ప్రవేశపెట్టినందుకు అన్ని ప్రతిపక్షాలు అభ్యంతరం చెప్పడం, ప్రవేశపెట్టడానికి లోక్‌సభ అనుమతించగానే, అందుకు నిరసనగా స్వతంత్రపార్టీతప్ప తక్కిన ప్రతిపక్ష పార్టీలూ, ఇండిపెండెంటు సభ్యులు సభనుండి వాకౌట్ చేయడం పాఠకులకు విదితమే.

నిన్న కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యవర్గపు బిల్లుపై దీర్ఘమైన చర్చలు జరిపి, బిల్లును ఉపసంహరించుకోవలసిందిగా ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ఈ సభకు ప్రధాని అధ్యక్షత వహించారు.

ఏయే ప్రాథమిక హక్కులైతే కోర్టుల ద్వారా అమలు జరపించడానికి వీలులేదని ఉపరాష్ట్రపతి ప్రకటన జారీచేస్తారో వాటినిఅత్యవసర కాలంలో రద్దు చేయడానికి ఈ బిల్లు ఉద్దేశింపబడింది.

కొత్త క్లాజు ప్రవేశపెట్టడానికి ఇది ఉద్దేశింపబడింది.

358 నిబంధన క్రింద వాక్, సభా, స్వాతంత్ర్యాలు మొదలైన ప్రాథమికహక్కులు దేశంలో అత్యవసర పరిస్థితి ప్రకటనతో, వాటంతటవే రద్దు అయినవి.

359 నిబంధనలో ఈ విధంగా ఉంది: దేశంలో అత్యవసర పరిస్థితి అమలులో ఉండగా, రాష్ట్రపతి తన ఉత్తర్వు ద్వారా ప్రాథమిక హక్కులను అమలు జరపాలని కోర్టులు వెళ్ళే హక్కును తొలగించవచ్చును.

అత్యవసర పరిస్థితి అమలులో ఉన్న సమయంలో చట్టాలను చేయడానికి లేదా ప్రభుత్వాధికారాన్ని ప్రయోగించడానికి రాజ్యాంగ చట్టం 19వ నిబంధన ఏ విధంగా నిర్బంధంగా అమలు జరుగుతున్నప్పటికీ అదే విధంగా నిర్బంధంగా అమలు జరగడానికి ఈ 18 వ సవరణ బిల్లు ఉద్దేశింపబడింది.

ఉపప్రధాని నియామకం జరుగదు

రాజ్యసభలో నెహ్రూ జవాబు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

తాను కామన్వెల్తు సభలో వుండగా, తన స్థానంలో బాధ్యతలను చూచేటందుకు ఉపప్రధానిని నియమించా లనుకోవడం లేదని ప్రధాని నెహ్రూ నేడు రాజ్యసభలో ఒక సోషలిస్టుసభ్యుని ప్రశ్నకు జవాబిచ్చారు.

కామన్వెల్తు సభ సందర్భంలో తనకు కోర్చలేదేటందుకూనాను. తమ ఆరోగ్య స్థితి దృష్ట్యా గానీ యిలాంటి యేర్పాటేదైనా యోచనలో వుందా అని ఆ సభ్యుడు అడిగారు.

"ఈ ప్రశ్నలన్నీ యోలా ఉత్పన్నమౌతున్నవో నాకు అర్థం కానడంలేదు. మరో మంత్రి నెవర్నీ నా వెంట తీసుకొనిపెళ్లాలను కోవడంలేదు. నా వెంట మరి అధికారులుంటారు. నేను విదేశాలకువెళ్ళి ఇతర సందర్భాలలో జరిగిననట్లే మిగతా వారికన్నా పని చూస్తుంటాడు" అని శ్రీ నెహ్రూ అన్నారు.

అయూబ్‌ఖాన్‌తో సంబాషణలకుప్రధాని సంసిద్ధత

రాజ్యసభలో వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

భారత పాకిస్తాన్ సంబంధాలను గురించి సందర్భం యేర్పడినప్పుడు తాను అయూబ్‌ఖాన్‌తో సంభాషించడానికి సిద్ధంగానే వున్నానని ప్రధానినెహ్రూ నేడు రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

లండన్‌లో జరిగే కామన్వెల్తు సభ సందర్భంలో యీ సమస్యపై అయూబ్‌ఖాన్‌తో సంభాషిస్తారా అని సోషలిస్టు సభ్యులొకరు అడగగా ప్రశ్నించారు.

గ్రీసులోని రాజకీయ ఖైదీల విడుదల

ఏథెన్సు, ఏప్రిల్ 27

1947-49 సంవత్సరాలలో జరిగిన తిరుగుబాటు సందర్భంలో అరెస్టుచేసిన 430 మంది రాజకీయ ఖైదీలను విడిచి పెట్టినట్లు గ్రీసు ప్రభుత్వం నేడు ప్రకటించింది.

ఈ విడుదల అయిన వారిలో కార్మిక నాయకుడు ఆంటోనీ ఆంటాటియలాస్ కూడా ఉన్నారు.

గూఢచారి చర్యలు జరిపారని డిటెన్యూలుగా పట్టుకున్న మరో 120 మందికి శిక్షతగ్గించారని కూడా ఆ ప్రకటనలో తెలియ జేశారు.

ఈ డిటెన్యూల విడుదల కోసం ప్రపంచ వ్యాపిత ఆందోళన జరిగింది.

కాశ్మీరు కుట్రకేసుకు రు 31½ లక్షల ఖర్చు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27

ఇటీవల ఉపసంహరించు కొన్న కాశ్మీర్ కుట్రకేసుకు 1964 మార్చి 31 వ తేదీవరకు 31.54 లక్షల రూపాయలు ఖర్చు అయిందని హోంశాఖ సహాయ మంత్రి శ్రీ బైజుబలాల్ హతీ నేడు రాజ్యసభలో తెలియజేశారు.

కేసు ఎందుకు ఉపసంహరించుకొన్నదీ కారణాలు తెలుపమని అనేకమంది సభ్యులు అడిగిన ప్రశ్నలకు శ్రీ శాస్త్రి సమాధానం చెబుతూ రాజకీయ కారణాలమూలంగా ఉపసంహరించుకున్నామన్నారు.

రాష్ట్రంలోని కొన్నిపరిస్థితులు మూలంగా కేసును ఉపసంహరించుకుంటే మంచివాతావరణం యేర్పడుతుందని రాష్ట్రప్రభుత్వం భావించిందని, అందుకు కేంద్రప్రభుత్వం అంగీకరించిందన్నారు. పేరుమోదాలిగాని భయపడకూడదని కూడా శ్రీ శాస్త్రి చెప్పారు.

టాంగనీకా - జాంజిబార్ నూతన మంత్రివర్గం

అధ్యక్షుడు నైరేరే ప్రకటన

దారుస్సలాం, ఏప్రిల్ 27

టాంగనీకా - జాంజిబార్ రిపబ్లిక్ మంత్రివర్గం ఏర్పాటును గురించి అధ్యక్షుడు నైరేరే నేటి రాత్రి ప్రకటించారు. దీనిలో జాంజిబార్ పాత్రప్రభుత్వానికి 5 స్థానాలు ఉంటాయి.

అధ్యక్షుడు నైరేరే నూతన ప్రణాళికాలను తాను న్యాయంగా చేపడతానని, తనకు బాధ్యులుగావుండే ముగ్గురు మంత్రులలో జాంజిబార్ విదేశాంగ మంత్రి అబ్దుల్ రహమాన్ మొహమ్మద్‌బాబు ఒకరుగావుంటారనిచెప్పారు.

నూతన రిపబ్లిక్ ఉపాధ్యక్షుడు షేక్ అలీద్ కరూమే జాంజిబార్ పరిపాలనాధికారిగా వుంటారు.

కరూమేపాత ప్రభుత్వంలో ఉపాధ్యక్షుడుగా వున్న అబ్దుల్‌కానీ హంగా నూతన మంత్రివర్గంలో గనుల పరిశ్రమల విద్యుచ్ఛక్తి శాఖా మంత్రిగా వుంటారు.

నైరేరే ప్రకటించిన మంత్రివర్గంలో పెద్ద మార్పులున్నాయి.

గతంలో విదేశ వ్యవహారాలు రక్షణ మంత్రిత్వశాఖలకు ఒకే మంత్రి ఉండేవారు. ప్రస్తుతం ఆ రెండు శాఖలను విభజించడం జరిగింది. ప్రస్తుతం విదేశాంగ వ్యవహారాలను కంబోనా చూస్తారు. రక్షణశాఖ జాతీయ సర్వీసులను రెండవ ఉపాధ్యక్షుడు రషీద్ హవాపా నిర్వహిస్తారు.

ధాన్యం వ్యాపారుల లైసెన్స్ ఉత్తర్వు

ఆఫీసర్ల నియామకం

హైదరాబాద్, ఏప్రిల్ 28

ధరల కంట్రోలును, ఆహార ధాన్యాల లైసెన్సింగు ఉత్తర్వును సమర్థవంతంగా అమలు జరిపే నిమిత్తం, జిల్లా సప్లయి ఆఫీసరు, తాలూకా సప్లయిఆఫీసర్లను నియమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక వధకాన్నిరూపొందించింది.

ఈ సప్లయి ఆఫీసరు జిల్లా కలెక్టర్ల అధీనం క్రింద పనిచేస్తారు. ఈ పథకానికి అయ్యే వ్యయంలో కొంతభాగాన్ని కేంద్రం భరిస్తుంది

రిటైల్ వర్తకులకు బోకు వ్యాపారులకు మధ్య పరాసరి సంబంధాలు యేర్పాటుచేసే పథకాన్ని కూడా ఈ జిల్లా సప్లయి ఆఫీసర్లు అమలు జరుపుతారు. రాష్ట్రం మొత్తంమీద 60 లక్షల జనాభాకు సంబంధించి 223 వర్తకులలో ఈ పథకం అమలు జరుగుతుంది. ఈ పథకంక్రింద ప్రతి 5 మందల జనాభాకు ఒకరిరైటర్‌డీలరు చొప్పున 12500 మంది రిటైల్ వ్యాపారులను నిర్ణయిస్తారు.

మచ్చదార, బెల్లం, ఆహారధాన్యాల కంట్రోలు పథకాల క్రింద లైసెన్సింగు ఉత్తర్వుల లిచ్చే అధికారాన్ని ఇక ముందు నుండి సప్లయి ఆఫీసర్లకు దఖలు పరుస్తారు. ఈ అధికారం ప్రస్తుతం కమర్షియల్ టాక్సు ఆఫీసరుకు వుంది.

ఈ పథకాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి నేడు పత్రికల వారికి తెలియ జేస్తూ కంట్రోలు ధరలకు ఎసిబై లక్షల రూపాయల జరీమానా, పదిహేను వేల ఉన్నుల జప్తును కొనగోలు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించిందని, వీటిని రిజర్వు నిధులుగా వుంచి తరుగు మాసాలలో విడుదల చేయడం జరుగుతుందనీ చెప్పారు.

విజయవాడ జగన్నింగ్ విద్యాలయం 12 వ వార్షికోత్సవం మేనెల 4, 5 తేదీలలో జరుగుతుంది.

'కోమింటాంగుమురా గుర్తింపు సమస్య లేదు'

రాజ్యసభలో ప్రధాని నెహ్రూ పునరుద్ఘాటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

తైవాన్ దీవిలోని కొమింటాంగ్ ముఠాను గుర్తించకూడదన్న విధానాన్ని మార్చుకోవలసిన కారణం ఏమీ లేదని ప్రధాని నెహ్రూ నేడు రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో తెలిపారు.

తైవాన్ చైనాలోని భాగమే అనీ, అందుచేత అక్కడ ఆదరణలో ఎవరికో (చాంగ్‌కై-షెక్) అధిక్యత ఉన్నంత మాత్రాన వారిని గుర్తించాలనే సూత్రం ప్రభుత్వానికి ఆదరణయోగ్యంకాదని, అంతకుముందు విదేశాంగ శాఖ సహాయమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్, శ్రీ వాజ్‌పాయ్ అడిగిన ప్రశ్నకు జవాబు చెబుతూ అన్నారు.

చైనా, తైవాన్ రెండిటినీ ఫ్రాన్స్ గుర్తించిందికాబట్టి, భారత ప్రభుత్వంకూడా ఎందుకలాచేయకూడదని శ్రీ ఐ. కె. గుజ్రాల్ అడిగారు.

ప్రధాని నెహ్రూ: ఆటువంటి సమస్యే లేదు. ఫ్రాన్స్‌చేసిన పని నాకు స్పష్టంకావడం లేదు. ఇంతమాత్రంచేత మన వైఖరినిఇప్పుడు మార్చుకోవలసిన కారణం ఏదీలేదు.

శ్రీ ఏ. డి. మణి: తైవాన్ తిరిగి చైనా అధికారంకిందికి పోవాలని భారతదేశం పట్టుబట్టుతూందా? ప్రత్యేక ఉనికి కలిగిఉండాలనుకుంటున్న దేశం విషయంలో జోక్యంకలిగించుకోవడం కాదా ఇది?

ప్రధాని: తైవాన్, చైనాలను గురించి ఏర్పాట్లుచేసేపని మనకేమీలేదు. మనం వాస్తవాన్ని గుర్తిస్తున్నాము - అంతే. వాస్తవం ఏమంటే - ఈ రెండూ ఒకే దేశం.

శాంతి సమితి తీర్మానాలకు చైనాప్రాతికూల్యం

బుడాపెస్ట్, ఏప్రిల్ 27

ప్రపంచంలో అనేక దేశాలకు అణ్వాయుధాలను వ్యాపింప జేయాలన్న అమెరికా ప్రతిపాదనలను వ్యతిరేకిస్తూ ప్రపంచ శాంతి సమితి ముగింపు సమావేశంలో ప్రవేశ పెట్టిన తీర్మానానికి ఓటు చేయడానికి చైనా నిరాకరించింది. ఇతర తీర్మానాలను ప్రతిపాదించినప్పుడు చైనా ప్రతినిధి చిన్ సున్‌యా ఓటింగు సమయంలో గైరుహాజరైనాడు.

తరువాత చైనాప్రతినిధి ఒక పత్రికా సమావేశంలో మాట్లాడుతూ అమెరికా ప్రతిపాదనలపై శాంతిసమితి చేసిన తీర్మానం "ప్రమాదహేతువు" "విద్రోహపర్య" అని పేర్కొన్నారు.

శాంతిసమితి చేసిన ఇతర తీర్మానంలో దక్షిణ వియత్నాంలో యుద్ధాన్ని అంతమొందించడానికి పోరాటం సాగించవలసినదిగా జాతీయ శాంతి సంస్థలకు విజ్ఞప్తి చేస్తూ తీర్మానించారు.

దక్షిణాఫ్రికా నిర్బంధంలో వున్న ప్రజలను విడుదల చేయవలసిందిగా మరొక తీర్మానంలో కోరింది.

షేక్ అబ్దుల్లా ఢిల్లీ యాత్ర

జయప్రదమౌతుందని ఆశాభావం

శ్రీనగర్, ఏప్రిల్ 27

తాను చేసే ఢిల్లీయాత్ర విషయాలు తెలుసుకునేందుకే అయినప్పటికీ, జయప్రదమౌతుందని విశ్వసిస్తున్నానని షేక్ అబ్దుల్లా నేడిక్కడ తెలియ జేశారు.

కాశ్మీర్‌యాత్రా వ్యాపారసంస్థ చేసిన సన్మాన సభలో ప్రసంగిస్తూ, తమ కోర్కెలు న్యాయమైనవనీ, అందువలన భయపడవలసిన పనిలేదనీ, విజయం తథ్యమనీ చెప్పారు.

కాశ్మీరు భవిష్యత్తు అనిశ్చిత పరిస్థితి కారణంగా రాష్ట్రంలోని ప్రజలు ఆందోళన చెందారనీ, అటువంటి నీతిలో యాత్రకుగానీ, వ్యాపారంగానీ అభివృద్ధి చెందలేదని అబ్దుల్లా చెప్పారు.

తానుపిళ్లైచేపంజాబ్ గవర్నర్ గిరి విరమణ

చండీఘర్, ఏప్రిల్ 28

పంజాబ్ రాష్ట్ర గవర్నర్ పదవి నుండి విరమించిన శ్రీ పట్టంథాను పిళ్లై నేడిక్కడ నుండి సతీ సమేతంగా ఢిల్లీ బయలుదేరి వెళ్లారు.

ఆయన ఆంధ్రప్రదేశ్‌గవర్నరు పదవి స్వీకరిస్తారు.

శ్రీ పిళ్లై 1962 అక్టోబర్ నుండి పంజాబ్ గవర్నర్‌గా వున్నారు.

రాజభవనంలో ఆయన పరివారానికి పలువురు రాష్ట్రమంత్రులు, అధికారులు, అనధికారులు వీడ్కోలిచ్చారు.

రష్యా ఆంతరంగిక వ్యవహారాలలో చైనా జోక్యం

ప్రావ్దా విమర్శ

మాస్కో, ఏప్రిల్ 28

చైనాఆంతరంగిక వ్యవహారాలలోసోవియట్ యూనియన్ యెన్నడూ జోక్యం కల్పించుకోలేదని, కాగా ఇటీవలికాలంలో చైనానాయకులు సోవియట్ యూనియన్ ఆంతరంగిక వ్యవహారాలలోను, పార్టీ జీవితంలోను జోక్యంకల్పించుకుటున్నారని ప్రావ్దా నేడు తన సంపాదకీయంలో విమర్శించింది.

'చైనా నాయకులు పార్టీ నిబంధనలను ఎందుకు అనుసరించడంలేదో పార్టీ మహాసభను ఎందుకు జరపడంలేదో వాటిపార్టీకి తెలియజేయడం అవసరమని కూడావారికి తడంలేదనితన సంపాదకీయంలో పేర్కొన్నది.

ప్రస్తుతం ఈ సమయంలో చైనా పార్టీ ఈ సమస్యను పార్టీనిబంధనావళి తీర్మానపరిష్కరించడానికి పూనుకోవడంలేదన్న విషయాన్ని ప్రతి ఒక్క మదన దృష్టి చేస్తూవుంది. యుద్ధానంతర దశలో స్టాలిన్ నాయకత్వం క్రింద మన పార్టీలో జరిగిన విధంగానే చైనాలో మావో సే టుంగ్ ఆదేశాల ననుసరించి ఇది కొనసాగుతున్నదని ప్రావ్దా పేర్కొన్నది.

స్వతంత్ర కాశ్మీర్ నినాదం పశ్చిమరాజ్యాల కుట్రలో భాగమే

దీన్ని ఓడించడంలో సోవియట్ యూనియన్ సహాయాన్ని అభినందించకపోవడం నైతికబలహీనతే ననికృష్ణమీనన్ ఉద్ఘాటన

బొంబాయి, ఏప్రిల్ 27

'స్వతంత్రకాశ్మీర్' లేదా ప్రస్తుత పాకిస్తాన్, భారతదేశాల మధ్య సమాఖ్య ఏర్పడాలన్నఉద్దేశ్యాలు దుష్టమైనవి. ఇవి మన గృహద్వారం ముందుకు ప్రచ్ఛన్న యుద్ధ ప్రమాదాన్ని తెచ్చి పెట్టేందుకు భారతదేశాన్ని దిగ్బంధం చేసేందుకు పశ్చిమ రాజ్యాలు సాగిస్తున్న కుట్రలో భాగమేనని భారత మాజీ రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణ మీనన్ నేడిక్కడ ఉద్ఘాటించారు.

పశ్చిమరాజ్యాల కుట్రలను ఇంతవరకూ ఓడించడం జరిగిందంటే అది ప్రజల కృతనిశ్చయం వల్లా, సోవియట్ యూనియన్ వహించిన పాత్రవల్లనేనని అయన స్పష్టం చేశారు.

కేవలం ఎవరో ఒకరు మనలను ప్రచ్ఛన్న కమ్యూనిస్టులని వ్యవహరిస్తారనే ఉద్దేశ్యంతో ఈ విషయంలో సోవియట్ సహాయానికి ధన్యవాదాలు తెల్పకపోవడం మన విషయంలో పైరితలబలం లోపించడమేనని అక్కడ చేసిన ఆసంఖ్యాక ప్రజానీకం హర్షధ్వానాలమధ్య ఆయన ఉద్ఘాటించారు.

నే డిక్కడ బ్లిట్జ్ నేషనల్‌ఫోరం ఏర్పాటు చేసిన బ్రహ్మాండమైన సభలో శ్రీ కృష్ణమీనన్ ప్రసంగించారు. ఈ సభకు మాజీ గవర్నరు శ్రీ మంగళదాస్‌పాక్వాసా అధ్యక్షతవహించారు.

శ్రీ కృష్ణమీనన్ తమ ప్రసంగంలో యింకా ఇలా అన్నారు.

"స్వతంత్ర కాశ్మీర్ అనేది భారత్‌లో కాశ్మీర్ సంలీనాన్ని ప్రశ్నించడమే. ఎవరో ఒకరి సహాయసంపత్తి లేకుండా స్వతంత్ర కాశ్మీర్ మనలేదు. కాశ్మీరు భారతదేశాన్ని వదలివేస్తే కాశ్మీరుకు భారత్‌సహాయ సంపత్తులను అందించే సమస్యేలేదు. కాశ్మీర్ పాకిస్తాన్‌కు చెందినదని కానందువల్ల పాకిస్తాన్ సహాయం చేయదు. అలాంటప్పుడు పశ్చిమ రాజ్యాలను మినహాయిస్తే కాశ్మీర్‌కు సహాయం చేసేదెవరు? ఈ విషయంలో పశ్చిమరాజ్యాల ప్రమోజనాలేమిటో జగద్విదితమే."

కాశ్మీర్ స్వతంత్ర దేశంగా వ్యవహరించేందుకు అంగీకరిస్తే 3 వందలకుపైగా ఉన్న మాజీ సంస్థానాలుకూడా తమ విషయాన్ని పునః పరిశీలించవలసినదిగా కోరవచ్చు. దేశంలోని ఏ భాగం విడిపోవడానికి అంగీకరించినా దేశంలోని మిగతా భాగాలుకూడ ఆందోళన చేయగలవు. దీనిమూలంగా దేశవిభజన సందర్భంలో కేవ్తిన విధంగానే తిరిగి శాంతి భద్రత సమస్యలు ఉత్పన్నం అవుతాయని అయన అన్నాడు.

కొద్దిలో చెప్పాలంటే, దీని అర్థమేమన ఐక్యతలో ఉన్నబలాన్ని మనంతమ మనం పోగొట్టుకోవడమే. ఈ దేశంలో తిరిగి దొడ్డిదారిన ప్రవేశించాలని ఆసించే సామ్రాజ్యవాద దేశాలు మనహో దీనినుండి ఎవరులాభం పొందుతారని ఆయన ప్రశ్నించారు.

పశ్చిమ రాజ్యాల కుట్ర

ప్రస్తుత పాకిస్తాన్‌తో భారతదేశం సమాఖ్యగా రూపొందడం అనే సమస్యేకాదు, ఇలాంటి సమాఖ్య మూలంగా ప్రమాదం కొని తెచ్చుకొనడమే భారత, పాకిస్తాన్‌లు ప్రాథమికంగానే విభేదిస్తున్నాయని ఆయన చెప్పారు.

"పాకిస్తాన్ మత్రికరాజ్యం. పశ్చిమరాజ్యాలకూ దానికూ మిత్రదేశం. ఈ సందర్భంలో సమాఖ్యగా రూపొందడమంటే పరిపాలనా చిక్కులకు దోవతీస్తుంది. ఉభయదేశాలలోను మతతత్వాన్ని ప్రోత్సహిస్తుంది. వైదిక సంధులలోకి మనం తీర్చబడేలాచేస్తుంది. ప్రచ్ఛన్న యుద్ధ ప్రమాదాన్ని మన దాపుకు తెస్తుంది. సమాఖ్యగా రూపొందడం అంటే అర్థం తటస్థ విదేశాంగ విధాన్ని అనమోదించి, ఏదో ఒక కూటమిలోకిమనలను ఈడ్వడమే అవుతుం"దని ఆయన ఉద్ఘాటించారు

పశ్చిమ రాజ్యాల కుహనా ప్రయత్నాలను విమర్శిస్తూ. కాశ్మీర్‌విలీనాన్ని ఐక్యరాజ్యసమితి, అమెరికాలు అంగీకరించాయని బ్రిటన్ అంగీకరించకుండా ఈనాటి వరకూ దీనితో విభేదిస్తూ వుందని అయన అన్నారు.

పశ్చిమ రాజ్యాలు ప్రస్తావించే కాశ్మీర్‌పై ఐక్యరాజ్య సమితి తీర్మానం భారతదేశంలో కాశ్మీర్ విలీనాన్ని అంగీకరించింది. పాకిస్తాన్ దురాక్రమణదారుగా నిర్ణయించింది.

కాశ్మీర్ ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోవాలని భారతదేశాన్ని కోరేముందు భారత భూభాగం నుండి పాకిస్తాన్ వైదొలగాలన్న జరూర తీర్మాన భాగాన్ని పశ్చిమరాజ్యాలు కావాలనే విస్మరిస్తున్నాయి.

కాశ్మీర్ విడిపోవడం అసంభవం

1948 లో పరిస్థితి యేదైనప్పటికి 1950 భారత రాజ్యాంగ చట్టం ప్రతి విషయాన్ని మార్చివేసింది. వేడుపడి పోవడాన్ని రాజ్యాంగం నిరాకరించింది. విలీనీకరణ అంటే ఒకేవైపు ప్రయాణానికి టిక్కెట్లు కొనడంలాంటిది. భారతదేశాన్ని లేదాపాకిస్తాన్‌మఎన్నుకొనడానికికాశ్మీరుకు స్వేచ్ఛవుంది. ఒక పర్యాయం కాశ్మీర్‌భారతదేశాన్ని వరించింది. దాది. విధ్వంసం, వ్యతిరేక ప్రచార కార్యక్రమాలతో పాకిస్తాన్ భారత దేశాన్ని చెప్ప తీయడానికి ప్రయత్నిస్తూనే వుంది. పాకిస్తాన్ పశ్చిమ రాజ్యాలనుండే తన బలాన్ని తెచ్చుకున్న దనడం సర్వవిదితమే. ఈ రోజుకు కూడా అదే పరిస్థితి వుంది. లేకుంటే చైనాకు మిత్రదేశమైన పాకిస్తాన్‌కు పశ్చిమ రాజ్యాలు ఎందుకు సహాయం చేస్తున్నాయి? భారతదేశాన్ని అసహ్యించుకొనడం మినహా వారి మధ్య ఉన్న సమానాంశం ఏమిటి?" అని అయన ప్రశ్నించాడు.

ఇలాంటి సమస్యలు మనకు ఎదురైనప్పుడు మనం ఎలా వ్యవహరించాలి? మనం ఎవరికీ వ్యతిరేకంగా కాదు. మనం ఎవరికీ వ్యతిరేకంగా కాదు. మనం ఎవరికీ వ్యతిరేకంగా కాదు.

విశాలాంధ్ర

తలబరువు యంత్రాంగం

రాష్ట్రంలో పరిపాలనా సంస్కరణలకు సంబంధించిన సూచనలను చేయటానికి రెవిన్యూ మంత్రి అధ్యక్షుడుగా ఎనిమిదిమంది సభ్యులతో ఒక కమిటీని ఏర్పరచినట్లు ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారు ప్రకటించారు. ఈ సంఘంవారు తమ నివేదికను ఆరు నెలల్లోగా ప్రభుత్వానికి సమర్పించ గలరని కూడా ఆయన తెలియజేశారు.

ప్రస్తుతం అమలులో ఉన్న ప్రభుత్వ యంత్రాంగం, ప్రజాస్వామ్య ప్రభుత్వానికి తగినట్లుగా ఉన్నదా; ప్రభుత్వ వ్యవహారాలు త్వరితగతిని పరిష్కరించటానికి వీలుగా ఏ చర్యలు తీసుకోవాలి; అన్ని స్థాయిలలోనూ అవినీతిని అరికట్టటానికి అవసరమైనచర్యలేవి; మొదలైన అంశాలను ఈ కమిటి పరిశీలిస్తుందనికూడా తెలుస్తున్నది.

నిజానికి ఇలాంటికమిటీలతో అవసరంలేకుండానే, కాలయాపన లేకుండానే ప్రభుత్వం ప్రవేశపెట్టవలసిన సంస్కరణలు ఎన్నో ఉన్నాయి. జనప్పటికీ సమగ్ర విచారణకు ఒక కమిటీని ఏర్పర్చటం కుంచిదే.

బ్రిటిషు సామ్రాజ్యవాదులు ఏర్పరచిన ప్రభుత్వయంత్రాంగమే నేటికీ అమలులో వున్నది. ఈ యంత్రాంగాన్ని ఏర్పర్చటంలోనూ పని చేసే పద్ధతులను రూపొందించటంలోనూ బ్రిటిష్ పరిపాలకులకు కొన్ని ఉద్దేశాలు ఉన్నాయి.

ప్రజలతో అధికారవర్గానికి సరాసరి సంబంధాలు లేకుండా ఉంచటం, ఒకే అంశాన్ని సమగ్ర పరిశీలన పేరుతో' అనేక ప్రభుత్వ విభాగాలకు, ఆఫీసులకు తిప్పుతూ ఉండటం, ఉద్యోగులలో సైతం తమకు అతి నమ్మకంగా ఉండే కొందరిని తయారు చేసుకొనేందుకు గాను, రహస్యపైళ్ళ పద్ధతిని ప్రవేశపెట్టటం - ఈ మూడూ బ్రిటిష్ ప్రభుత్వ లక్ష్యాలుగా ఉండేవి.

ఈ తలబరువు యంత్రాంగమే అధికారవర్గంలో అవినీతి, లంచగొండితనం ఏర్పడటానికి, పెంపు చెందటానికి ప్రధాన కారణం.

తనుక ప్రజాస్వామ్య వ్యవస్థకు తగినట్లు, ఈ యంత్రాంగాన్ని రూపొందించ దలచుకున్నప్పుడు, పై మూడు అంశాలలోనూ ప్రధానమైన మార్పులు జరగవలసి ఉంది.

ప్రజల భాషలో ప్రభుత్వ కార్యకలాపాలన్నీ జరపటం ఇందుకు మొట్టమొదటి బాట. ఈ సూత్రాన్ని కాంగ్రెసు ప్రభుత్వాలు ఆమోదించాయేగాని, అమలుపరచటంలో విపరీతమైన జాప్యం ప్రదర్శిస్తున్నాయి. ఆంధ్ర ప్రభుత్వం, తాలూకా స్థాయి వరకు మాత్రమే ప్రభుత్వ కార్యాలయాలలో తెలుగును ప్రవేశపెట్టింది. ఈ సత్తనడక కొనసాగితే, రాష్ట్రస్థాయిలో మాతృభాషలో పరిపాలనా వ్యవహారాలు కొనసాగటానికి ఎన్ని దశాబ్దాలు పడుతుందో చెప్పలేము.

ప్రాథమిక విద్యాపరిజ్ఞానమున్న ప్రతివ్యక్తి సరాసరిగా ప్రభుత్వకార్యాలయాలతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరపగలగటం, ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యవసరం.

ఒకే పనిని నిర్వహించే వేర్వేరు విభాగాలు దొంతరలు దొంతరలుగా ఉండటం మరొక ముఖ్యలోపం.

ప్రతి శాఖలోనూ, డైరెక్టర్ల ఆఫీసులు ఉన్నాయి. దాంతోపాటు ఆ యా మంత్రిత్వశాఖలకు చెందిన కార్యదర్శులూ, వారి ఆఫీసులూ ఉన్నాయి. విద్యాశాఖ కార్యదర్శి, విద్యాశాఖ డైరెక్టరు, రెవిన్యూశాఖ కార్యదర్శి, రెవిన్యూబోర్డు. ఇలాగే ప్రతి శాఖలోనూ ఉన్నాయి. వీనివలన కాలయాపన తప్ప ప్రయోజనం ఏమీ లేదని విదితమే. ముఖ్యంగా రెవిన్యూ బోర్డు శుద్ధ దండగ అనీ, దానిని రద్దుచేయాలనీ, ఆంధ్రలో చాలా కాలంగా ప్రజలు ఆందోళన చేస్తున్నారు. ఐనా, ప్రభుత్వం మాత్రం ఇప్పటికీ రెవిన్యూ బోర్డును రద్దు చేయలేదు. కనుక డైరెక్టరేట్లను సెక్రటేరియట్ విభాగాలను, వీటిని అన్ని శాఖలలోనూ కలిపివేయటం అత్యవసరం.

ఒక కాగితం ప్రభుత్వ కార్యాలయంలో ప్రవేశించినమేరకు, నెలలు, సంవత్సరాలు ప్రయాణం చేయటం మామూలు. తలచుకుంటే ఈ పనిని ఉద్యోగులు త్వరితంగా పూర్తి చేయగలరు. కారణం లేకపోతే ఆలస్యమూ చేయగలరు. తామేమిచేసినా సమర్థించుకోడానికి వీలైన నిబంధనలు, టాటెన్‌హాం నిబంధనల గ్రంథం నుండి ఉల్లేఖించనూ గలరు.

ఈ కాలయాపన లేకుండా త్వరగా పనులు ముగించుకోవాలంటే ఏ ఉద్యోగికో దక్షిణ సమర్పించుకోవటం మినహా మార్గాంతరంలేని పరిస్థితి ఏర్పడుతున్నది. ప్రభుత్వ యంత్రాంగంలో పై నుండి కిందకు వ్యాపించి ఉన్న అవినీతికి ఇదేమూల కారణం. ఇందులోనూ చిన్నస్థాయి ఉద్యోగుల కంటే పైస్థాయి అధికారుల బాధ్యత తరచు హెచ్చుగా ఉంటున్నది.

ప్రభుత్వ శాఖలలోని అవినీతిని నిర్మూలించడానికే కేంద్ర ప్రభుత్వం నియమించిన సంతానం కమిటి ఇటీవల కొన్ని సిఫార్సులు చేసింది. ఈసిఫార్సులలో కొన్నిటిని వెన్వెంటనే అమలు జరపడానికి హోంశాఖమంత్రి నందా నిర్ణయించినట్లు కూడా తెలుస్తున్నది.

బాట్లు, మధ్యవస్తుల ప్రమేయం లేకుండా ప్రజలు ఆఫీసర్లను సరాసరి కలుసుకునేందుకు ఏర్పాట్లు జరగాలని, ముఖ్యంగా లైసెన్సులు, పర్మిట్లకొరకు దరఖాస్తులు పెట్టుకునేవారు, వాటిని సాధ్యమైనంత త్వరగా పొందగలిగేటట్లు ఏర్పాట్లు జరగాలని సంతానంకమిటి చేసిన సూచనలను వెన్వెంటనే అమలు జరపటానికి కేంద్ర హోంమంత్రిత్వ శాఖ నిశ్చయించిందట.

ఉద్యోగులను గురించిన రహస్య పైళ్ళ పద్ధతి, పనిలో వారికి శ్రద్ధను కలిగించటానికి బదులు, పై అధికారులకు లొంగిపడి ఉండకపోతే ఏమి ప్రమాదమో అనే భయాన్ని కల్గించడానికి మాత్రమే తోడ్పడుతున్నది. ఇదిఎన్నోఅనర్థాలకుతోవ తీస్తున్నది. క్రింది ఉద్యోగులపై కక్ష సాధించేందుకు పై ఉద్యోగులు, ఈ రహస్య పైళ్ళ పద్ధతిని వినియోగించుకుంటున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఈ పద్ధతి ఏమాత్రమూ తగదు.

ప్రభుత్వ యంత్రాంగంలో ఈ ముఖ్యమైన సంస్కరణలు జరిగితేనే ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రయోజనాలకు అది అనుసరణంకాగలదు.

ఉద్యోగుల మనస్తత్వంలోనే మార్పు అవసరం. ప్రజలపై పెత్తనంచేసే అధికారులమనే దృక్పథం తొలగి, ప్రజల ఇబ్బందులను తీర్చే బాధ్యతగల ప్రజాసేవకులమన్న భావంఏర్పడాలి. తమకు ఉద్యోగమిప్పించిన వారిని, పై అధికారులను మెప్పించే తీరు పోయి, ప్రజాశ్రేయస్సు కొరకు పనిచేయడం ఉద్యోగధర్మంగా ఎంచే సంప్రదాయం నెలకొనాలి,

ఆంధ్రప్రభుత్వం ప్రస్తుతం నియమించిన కమిటీ ఇట్టి ఉపయోగకరమైన సూచనలు చేయాలని, ఆ సూచనలను ప్రభుత్వం వెన్వెంటనే అమలు జరపాలని కోరుతున్నాం.

నాల్గవ భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ

అమెరికా కంపెనీ భాగస్వామ్యంతో నిర్మించబడవచ్చు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27

పబ్లిక్ రంగంలో నిర్మించనున్న నాల్గవ భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ అమెరికా భాగస్వామ్యంతో నిర్మించే అవకాశాలు ఉన్నాయి.

ఈ ఫ్యాక్టరీలో తక్కువ భాగస్వామ్యం తీసుకోడానికి రెండు పేరుగాంచిన అమెరికా కంపెనీలు అంగీకరించినట్లు తెలుస్తోంది. ఈ రెండు కంపెనీలనుండి పూర్తి వివరాలతో కూడిన సూచనలకై ప్రభుత్వం ఎదురు చూస్తోంది. ఈ సూచనలను పరిశీలించిన తరువాత ఏ కంపెనికి భాగస్వామ్యం యిచ్చేదీ ప్రభుత్వం నిర్ణయిస్తుంది.

ఈ ఫ్యాక్టరీని నాల్గవ పంచవర్ష ప్రణాళికలో నిర్మిస్తారు. థర్మల్ విద్యుత్ స్టేషన్లకు కావాల్సిన పరికరాలను యీ ఫ్యాక్టరీలో ఉత్పత్తి చేస్తారు.

మొదటిమూడు విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీలను భోపాల్, హర్‌ద్వార్, హైదరాబాద్ వద్ద రామచంద్రపురంలోనూ నిర్మిస్తున్నారు. వీటి నిర్మాణంలో పరస్పరం బిటర్, బోయట్ యూనియన్, చెకోస్లొవేకియా దేశాలు భాగస్వామ్యం ఉన్నాయి.

గుంటూరుజిల్లా కమ్యూనిస్టు సమితి పునర్నిర్మాణం

కన్వీనర్ శ్రీకృష్ణ ప్రకటన

గుంటూరు, ఏప్రిల్ 27

పోటీ పార్టీ నిర్మాణాన్ని బలపరచిన గుంటూరు జిల్లా సమితిని రద్దుపరచుతూ జాతీయ సమితిలో నిలబడిన జిల్లా సమితి సభ్యులే గుంటూరు జిల్లా కమ్యూనిస్టు సమితిగా వ్యవహరించాలనీ, ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి ఈ నెల 23-26 తేదీలలో హైద్రాబాద్‌లో సమావేశమై నిర్ణయించింది. సమితి కన్వీనర్‌గా శ్రీ వేములపల్లి శ్రీకృష్ణను నియమించింది.

రాష్ట్ర సమితి నిర్ణయానుసారం మే 5, 6 తేదీలలో గుంటూరులో జిల్లా సమావేశం జరుగుతుందని ఈ సమావేశానికి సభ్యులు ఆహ్వానితులు హాజరుకావాలని శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ నేడొక ప్రకటన చేశారు. ప్రకటనలో వారిలా తెలియజేశారు:

"పార్టీని విచ్ఛిన్నం చేసి పోటీ పార్టీ నిర్మాణానికి పూనుకున్నవారి చర్యలను బలపరుస్తూ తీర్మానం చేసిన గుంటూరు జిల్లా సమితినిరద్దు పరుస్తూ ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి తీర్మానం చేసింది. ఈ విచ్ఛిన్నకర ప్రయత్నాలను వ్యతిరేకించి, పార్టీని కాపాడేందుకు, జాతీయ సమితితో నిలబడ్డ జిల్లా సమితి సభ్యులతో జిల్లా సమితిగా వ్యవహరించాలని తీర్మానం చేసింది.

జాతీయసమితి; ప్రదేశ్ సమితి నిర్ణయాలను పరిశీలించి జిల్లాలో పార్టీని ప్రజా ఉద్యమాలను, విచ్ఛిన్నపరులనుండి కాపాడేందుకు తగిన కార్యక్రమాన్నిరూపొందించుకొనేందుకు, పంచాయతీ ఎన్నికల విషయం చర్చించేందుకు జిల్లాలోని బ్లాక్ కమిటీల సభ్యులు, గ్రామ, పేట శాఖల కార్యదర్శుల సమావేశం మే 5, 6 తేదీలలో గుంటూరులో జరుగుతుంది.

6 వ తేదీ ఉదయం 10 గంటలకు గుంటూరు బస్‌స్టాండుకు ఎదురుగా ఉన్న సిటీ కమిటీ ఆఫీసుకువస్తే సమావేశ స్థలం తెలుస్తుంది.

సమావేశానికి రాష్ట్ర నాయకులు శ్రీ చంద్ర రాజేశ్వరరావుగారు హాజరవుతారు.

జిల్లాలోని బ్లాక్ కమిటీల సభ్యులు, శాఖ కార్యదర్శులు. ఎమ్. ఎల్. ఏలు సమావేశానికి తప్పక హాజరు కావాలని కోరుతున్నాను"

కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం

విజయవాడ, ఏప్రిల్ 28

కృష్ణాజిల్లా కమ్యూనిస్టుసమితి సమావేశం విజయవాడ 'విశాలాంధ్ర' ఆఫీసులో మే 2, 3 తేదీలలో జరుగుతుంది. సమావేశం 2 వ తేదీ ఉదయం 9 గంటలకు ప్రారంభిస్తామని కార్యదర్శి శ్రీ ఆంజనేయశాస్త్రి వ్రాస్తున్నారు.

ఎజెండా:

1. జాతీయసమితి, ప్రదేశ్‌సమితి నిర్ణయాలపై రిపోర్టు.
2. సత్యాగ్రహోద్యమ సమీక్ష.
3. పంచాయతీ ఎన్నికలు.

దక్షిణ నెల్లూరుజిల్లా సమితి జనరల్ బాడీ

నెల్లూరు, ఏప్రిల్ 28

దక్షిణ నెల్లూరు జిల్లా కమ్యూనిస్టు సమితి జనరల్‌బాడీ సమావేశం మే నెల 3 వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలనుండి నెల్లూరులో జరుగుతుంది. శ్రీ చండ్ర రాజేశ్వరరావు జాతీయ సమితి, రాష్ట్ర సమితి నిర్ణయాలు వివరిస్తారు.

4 వ తేదీ ఉదయం 8 గంటలనుండి సమితి సమావేశం పార్టీ ఆఫీసులో జరుగుతుంది.

నల్లగొండజిల్లా కమ్యూనిస్టు సమితి విస్తృత సమావేశం

మే 5, 6 తేదీలలో నల్లగొండలో

నల్లగొండ, ఏప్రిల్ 27

నల్లగొండజిల్లా కమ్యూనిస్టు సమితి విస్తృత సమావేశం, నల్లగొండజిల్లా కేంద్రమలో మే 5, 6 తేదీల్లో జరుగుతుంది. ఈ సమావేశానికి రాష్ట్ర నాయకులు శ్రీయుతులు వై. వి. కృష్ణారావు, రావి నారాయణరెడ్డి, ఆరుట్ల నరసింహారెడ్డిగారలు వస్తున్నారు. సమావేశంలో రాష్ట్ర కేంద్ర సమితి నిర్ణయాలపై రిపోర్టు, విచ్ఛిన్న కారులపై క్రమశిక్షణాదర్యాలు, పార్టీనిర్మాణ, రైతు సంఘ నిర్మాణ సమస్యలపై చర్చలు జరపబడుతాయి. 5 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు సమావేశం ప్రారంభమవుతుంది.

గమనిక

పార్టీనుండి బహిష్కరించబడిన కొందరు పార్టీసభ్యులలో గందరగోళం కలిగించేటందుకై ఏప్రిల్ 29, 30 తేదీలలో చిలుకూరులో పోటీ సమావేశం జరుగుతుందని ప్రకటించినట్లు తెలుస్తుంది. కమ్యూనిస్టుపార్టీకి - ఆ సమావేశానికి ఏమీ సంబంధం లేదని గమనించవలసివుంది.

విజయవాడ 29 వ వార్డు పార్టీ సభ్యుల సమావేశం

జాతీయ సమితి సమావేశ నిర్ణయాలకు ఆమోదం

విజయవాడ, ఏప్రిల్ 21

విజయవాడ 29 వ వార్డు కమ్యూనిస్టుపార్టీ సభ్యుల సమావేశం శ్రీ గజ్జలకొండ నాగేశ్వరరావు అధ్యక్షతన 27 వ తేదీన జరిగింది.

ఏప్రిల్ 10 నుండి 14వ తేదీవరకూసమావేశమైన కమ్యూనిస్టుపార్టీ జాతీయసమితిచేసిన నిర్ణయాలకు సమావేశం ఆమోదం తెలియజేసింది. జాతీయ సమితి తీర్మానాన్ని అమలు జరుపుటకు పార్టీ సభ్యులు యావచ్ఛక్తినీ కేంద్రీకరించి పనిచేయాలని నిర్ణయించింది.

జాతీయ సమితి తీర్మానాన్ని పెడ చెవిని పెట్టి, పోటీ పార్టీ కార్యకలాపాలలో పాల్గొంటున్న శ్రీయుతులు చెన్ను తిరుపతిరావు, పెరవలి రామారావుగార్లను పార్టీనుండి తొలగించవలసిందిగా పట్టణకమిటీని కోరుతూ తీర్మానించింది.

29వ వార్డు యూనిట్ కార్యకలాపాలను చూచుటకు శ్రీ పొట్లూరి వెంకట కృష్ణారావు, సహాయకులుగా శ్రీ గొట్టిపాటి శివరామకృష్ణలు అధికారం యిచ్చింది.

వార్డులో చేపడే కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి సన్నాహాలు ప్రారంభించడానికి నిర్ణయించేసి, సమీప సభ్యులకు బాధ్యతలను అప్పగించింది.

విచ్ఛిన్నకర పంథా విసర్జించవలసిందిగా 32 మందికి విజ్ఞప్తి

68 మంది కేరళ కమ్యూనిస్టు సమితి సభ్యుల సంయుక్త ప్రకటన

తిరువనంతపురం, ఏప్రిల్ 27

"తమ ప్రస్తుత వైఖరిని సడలుకొని పార్టీ ఐక్యత, క్రమశిక్షణా మార్గానికి మరలి రావలసిందిగా", పార్టీసభ్యత్వంనుండి తాత్కాలికంగా బహిష్కృతులయిన ముప్పై రెండుమందికీ, కేరళ రాష్ట్ర కమ్యూనిస్టు సమితిలోని అరవై ఎనిమిది మంది సభ్యులు నేడొక సంయుక్త ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

"ఇందుకు ఈ కామ్రేడ్స్ గనుక సిద్ధపడితే వారిని సన్మానించేస్తూ జరిగిన నిర్ణయాన్ని జాతీయసమితి ఉపసంహరించుకుంటుందని చెప్పడానికి మేము ధైర్యంచేస్తున్నాము. కేరళలోనూ, తక్కిన ప్రాంతాల్లోనూకూడా పార్టీ తిరిగి సమైక్యపార్టీగా రూపొందగలదు"ని ఈ ప్రకటనలో తెలిపారు.

కేరళ రాష్ట్రసమితి మొత్తం సభ్యత్వం నూట ఒక్కమంది. వీరిలో అధికసంఖ్యాకులయిన అచ్యుతమీనన్. కె. సి. జార్జి, కె. కె. వారియర్, కె. ఏ. కేరళీయన్, ఆర్. సుగతన్, టి. వి. థామస్, యమ్. యన్. గోవిందన్ నాయర్, కె. దామోదరన్, పి. టి. పున్నూస్, రోసమ్మ పున్నూస్, పి. బాలచంద్రమీనన్, డాక్టర్ సుబ్బారావు మొదలయిన అరవై ఎనిమిది మంది ఈ సంయుక్త విజ్ఞప్తిపై సంతకం చేశారు.

జాతీయసమితి సమావేశంనుండి వాకౌట్ చేసిన ముప్పైరెండు మంది దేశ వ్యాపితంగా సాగిస్తున్న నిందారోపణలనూ, విచ్ఛిన్న కార్యకలాపాలనూ ఈ ప్రకటనలో ప్రస్తావించారు. గతంలోనూ పార్టీలో తీవ్రమైన భేదాభిప్రాయాలు ఉండేవి. కాని, పార్టీనుండి చీలిపోయి, వేరే సంస్థను పెట్టడానికి ఇంత వరకెవ్వరూ ఒడిగట్టలేదని పేర్కొన్నారు.

"ఈ నాయకుల హోదా ఎంత పెద్దదయినప్పటికీ, పార్టీ అభివృద్ధికి వారు చేసిన సేవ ఎటువంటిదయినప్పటికీ, ఈనాడు వారు చేస్తున్నవని పార్టీకీ, యావత్తు దేశానికీ వినాశనకారి అనే దృఢాభిప్రాయం మాకు ఏర్పడిన తరువాత వారిని ప్రతిఘటించడం తప్ప మాకిక వేరే మార్గం లేద"ని ఈ ప్రకటనలో స్పష్టం చేశారు.

ఈ ముప్పైరెండుమందీతమ తప్పును దిద్దుకొనేలాగా నచ్చజెప్పవలసినంతసేపు, పార్టీలోకి తిరిగివచ్చి దాని క్రమశిక్షణకు కట్టుబడి ఉండేలా ఒత్తిడి తేవలసిందనీ, అభిప్రాయ భేదాలను సరిచక్కరించుకోవలసిన వేదిక పార్టీయేగాని మరొకటికాదని వారిచేత ఒప్పించాలనీ, ఈ సంయుక్త ప్రకటనలో పార్టీసభ్యులందరికీ, సానుభూతిపరులకూ విజ్ఞప్తి చేశారు.

"ఇలా ప్రయత్నించి నప్పటికీ కూడా ఈ కామ్రేడ్స్ గనుక విచ్ఛిన్నక పంథానే అనుసరించదలచు కున్నటయితే, వారితో ఎటువంటి సంబంధాలూ పెట్టుకోవద్దు; వారి నెదుర్కొని ఓడించేందుకు పార్టీవెనుక సమీకృతులుకండి" అని ఈ ప్రకటన పార్టీ సభ్యులందరికీ, సానుభూతి పరులకూ విజ్ఞప్తి చేసింది.

పార్టీకి అపారమైన హాని కలిగించిన బసవ పున్నయ్య చర్య

కర్ణాటక పార్టీ సమితి ఖండన

బెంగుళూరు, ఏప్రిల్ 27

దాంగే రాసినవని ఆరోపించిన లేఖలను గురించి బసవ పున్నయ్య ప్రభృతులు పత్రికల కెక్కడం పార్టీకి చాల హాని కలిగించిందనీ, జాతీయసమితినుండి వాకౌటుబాధా తప్పు అనీ, కర్ణాటకరాష్ట్రకమ్యూనిస్టుసమితి తీర్మానించింది. ముప్పైరెండుమంది జాతీయ సమితి సభ్యులను పార్టీ సభ్యత్వంనుండి తాత్కాలికంగా తొలగిస్తూ చేసిననిర్ణయాన్ని ఉపసంహరించుకోవలసిందిగా భారత కమ్యూనిస్టుపార్టి జాతీయ సమితికీ, తమ మానిఫెస్టో అంటూ చేసిన ప్రకటన ననుసరించి కార్యక్రమాలన్నిటినీ ఆపివేయవలసిందిగా ఆ ముప్పైరెండు మందికీ, రాష్ట్ర సమితి నేడుచేసిన తీర్మానంలో విజ్ఞప్తి చేసింది.

రెండురోజులుగా జరిగిన రాష్ట్ర సమితి సమావేశం నేడు ముగిసింది. జాతీయ సమితి నిర్ణయాలను గురించి ఈ సమావేశంలో చర్చించారు. పార్టీలోని నేటి పరిణామాల విషయమై తీవ్రమైన ఆందోళనను వ్యక్తం చేస్తూ ఏకగ్రీవంగా తీర్మానించారు.

పార్టీలోఇదివరే కొన్నడూ ఎదుగని ఈసంక్షోభానికి కారణాలు చాలాశేయినవనీ, వాటిని జాగ్రత్తగా పరిశీలించవలసి ఉన్నదనీ, ఈ తీర్మానంలో పేర్కొన్నారు.

దాంగే రాసినట్లు ఆరోపించిన లేఖలను గురించి బసవపున్నయ్య మొదలయినవారు హడావిడిగా పత్రికల కెక్కడం ఆక్షేపణీయమనీ ఈచర్య పార్టీకి అపారమైన హాని కలిగించిందనీ ఈతీర్మానం ఖండించింది. ఈ లేఖలనుగురించి రాష్ట్ర సమితి ఇంకా విస్తృతంగా చర్చించకముందే 32 మంది వాకౌట్ చేయడం కూడా తప్పు అని ఈ తీర్మానంలో స్పష్టం చేశారు.

బహిరంగంగా ఆరోపణ, ప్రత్యారోపణలను మానుకొని, అంగీకృత కార్యక్రమాలననుసరించి పార్టీ ఏడవ మహాసభ జరిగేలా చూచేందుకు తగిన చర్యలు తీసుకోవలసిందిగానూ, ఈ తీర్మానం పార్టీలోని అన్ని వర్గాలవారికి విజ్ఞప్తి చేసింది.

అధిక ధరలకు వ్యతిరేకంగానూ, వ్యవసాయ సరకులకు కనీస ధరల కోసమూ, చౌక డిపోల కోసమూ, రాష్ట్ర వ్యాపితంగా ఆందోళన కార్యక్రమం సాగించేందుకు నిర్ణయిస్తూ రాష్ట్రసమితి మరొక తీర్మానం చేసింది. ఈ ఆందోళన మే 25 వ తేదీని ప్రారంభించాలని కూడా నిర్ణయించింది.

రక్షణ చట్టంక్రింద ఇంకా నిర్బంధంలో ఉన్న కమ్యూనిస్టు డిటినూలను విడుదలచేయవలసిందిగా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తూ మరొక తీర్మానం చేసింది.

తమిళనాడు సమితి సమావేశం

కోయంబత్తూరు, ఏప్రిల్ 27

తమిళనాడు కమ్యూనిస్టు సమితి సమావేశం నేడు కోయంబత్తూరులో ప్రారంభమయింది. ఈ సమావేశం మూడు రోజులు జరుగుతుంది. పార్టీలోని ఇటీవలి పరిణామాలను గురించి సమావేశంలో చర్చిస్తారు.

రాష్ట్ర సమితి కార్యదర్శి మనలి కందస్వామి, శ్రీమతి పార్వతి కృష్ణన్, యన్. కె. కృష్ణన్, కె. టి. కె. తంగమణి మొదలయిన వారు అరవై మందిసమావేశానికి హాజరయారు. సమితి మొత్తం సభ్యత్వం 101 మంది. అతి వాదులనేవారెవ్వరూ రాలేదు.

జాతీయ సమితి తీర్మానం గురించి యన్. కె. కృష్ణన్ నివేదిక సమర్పించారు. తీర్మానంపై చర్చ ప్రారంభమయింది.

అలెప్పీ జిల్లా సమితి సమావేశం

అలెప్పీ, ఏప్రిల్ 27

కమ్యూనిస్టుపార్టీ సభ్యత్వం నుండి జాతీయ సమితి తాత్కాలికంగా తొలగించిన ముప్పై రెండుమందిలో ఒకరయిన శ్రీఅచ్యుతానందన్ స్థానంలో, కొత్తకార్యదర్శిని ఎన్నుకొనేందుకు అలెప్పీ జిల్లా (కేరళ రాష్ట్రం) కమ్యూనిస్టు సమితి సమావేశం జరిగింది.

పదిహేను గంటలు ఏకధాటిగా జరిగిన ఈ సమావేశం ఈ వేళ ఉదయం ముగిసింది.

సమితిలోని మొత్తం అరవై ఒక్కమంది సభ్యులకు యాభైనలుగురు సమావేశానికి హాజరయారు.

కొత్త కార్యదర్శిగా 'అతివాదు'ల అభ్యర్థి శ్రీ వి. కె. చంద్రానందన్ ఎన్నికయారు. ఈ ఎన్నిక సందర్భంలో జరిగిన ఓటింగులో 'మితవాదు'లు పాల్గొనలేదు.

జాతీయసమితి సమావేశంనుండి వాకౌట్ చేసిన ముప్పైరెండు మంది. సభ్యులను పార్టీ సభ్యత్వంనుండి తాత్కాలికంగా తొలగిస్తూ జాతీయసమితి చేసిన నిర్ణయాన్ని ఖండిస్తూన్న ఒక తీర్మానాన్ని 23 ఓట్లతో ఈ సమావేశం ఆమోదించింది. దీనిపై ఓటింగులోకూడా 'మితవాదు'లు పాల్గొనలేదు.

జాతీయసమితి నిర్ణయాన్ని ఆమోదిస్తూ 'మితవాదు'లు ప్రతిపాదించిన తీర్మానం 26-28 ఓట్లతో ఓడిపోయింది.

పార్టీలోని ప్రస్తుత వివాదంగురించి దిగువ కాళ్లోని సభ్యులకు వివరించి, వారి అభిప్రాయం కూడా తెలుసుకునేందుకు జిల్లాలోని పార్టీ సభ్యుల ప్రతినిధుల ప్రత్యేక సమావేశం ఒకటి రేపు జరపాలన్న తీర్మానాన్ని సమావేశం ఆమోదించింది.

పాఠశాలల్లో చేతి వృత్తుల శిక్షణ

అవసరమని శ్రీమతి చటోపాధ్యాయ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

వివిధ పాఠశాలల్లోని పాఠ్యాంశాలలో భాగంగా విద్యార్థులకు చేతి వృత్తులలో శిక్షణ యివ్వడం అవసరమని అఖిలభారత చేతి వృత్తుల బోర్డు అధ్యక్షురాలు శ్రీమతి కమలాదేవి చటోపాధ్యాయ నిన్న యిక్కడ బోర్డు 25 వ వార్షిక సమావేశంలో మాట్లాడుతూ సూచించారు.

చేతి వృత్తులకు దేశ ఆర్థిక వ్యవస్థలో మాత్రమే గాకుండా, దేశ సాంస్కృతిక వ్యవస్థలోనూ ప్రముఖమైన స్థానం కలదని ఆమె అన్నారు.

కార్మికుల ప్రావిడెంటు ఫండు చట్టం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27

1952 సంవత్సరపు కార్మికుల ప్రావిడెంటు ఫండుచట్టాన్ని, యిప్పటి పరిస్థితుల్లో ఇరవై మందికంటే తక్కువ కార్మికులను పెట్టుకున్న చిన్న సంస్థలకు విస్తృత పరచబూడదని ప్రభుత్వం నిర్ణయించినట్లు ప్రశ్నోత్తరాల సమయంలో లోక్ సభలో తెలియ జేశారు.

ప్రధాని నెహ్రూ - అబ్దుల్లా చర్చలు

4 రోజులు జరిగే సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27

ప్రధాని నెహ్రూ, షేక్ అబ్దుల్లా మధ్య కాశ్మీరు విషయంపై జరిగే చర్చలు ప్రస్తుత సూచనలనుబట్టి నాలుగు రోజులపాటు జరగవచ్చు. ఈ చర్చలు ఏప్రిల్ 29 వ తేదీ నుండి ప్రారంభమౌతాయి.

ఈ సంభాషణలలో కేంద్ర మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి కూడా పాల్గొంటారని తెలుస్తోంది. ఒకరో లేక అంతకంటే ఎక్కువ మంది ఉన్నతోద్యోగులుకూడా యీ చర్చలలో పాల్గొనవచ్చు.

నేపాల్‌రాజుమహేంద్రతో మాట్లాడటానికి ప్రధాని మే నాల్గవ తేదీన భారత - నేపాల్ సరిహద్దుకు వెళ్ళవలసిఉంది అంటువలన, షేక్ అబ్దుల్లాతో సంభాషణలు అంతకుముందే హడావుడి అవుతాయి.

షేక్ అబ్దుల్లా బుధవారంనాటికి యిప్పటికు రావాల్సిఉంది. అబ్దుల్లా రైలుపై వస్తున్నదీ, విమానంలో వస్తున్నదీ యింతవరకు ఎటువంటి సమాచారం లేదు.

అబ్దుల్లా ఢిల్లీలో ఉండగా ప్రధాని అతిథిగా ఉంటారు. అమెరికా పర్యటన ముగించుకొని బుధవారం యిచ్చటకు చేరుకొంటున్న శ్రీమతి ఇందిరాగాంధీ, ప్రధాని తరపున షేక్‌అబ్దుల్లాకు స్వాగతం యివ్వవచ్చును.

కాందిశీకుల పునరావాస సౌకర్యాల సమస్యలు

ఢిల్లీలోని మహిళాసంఘాల సమావేశంలో చర్చ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27

తూర్పు పాకిస్తాన్ నుండి వచ్చే కాందిశీకుల పునరావాస సౌకర్యాల సమస్యలను గురించి చర్చించటానికి అఖిలభారత కాంగ్రెస్ కమిటీ, అనుబంధ మహిళాశాఖ ఆధ్వర్యాన మహిళా సంఘాల సమావేశం నేడిచ్చట జరిగింది.

రాజ్యసభ ఉపాధ్యక్షురాలు శ్రీమతి వైలెట్ ఆల్వా యీ సమావేశానికి అధ్యక్షత వహించారు.

భారతదేశానికి వచ్చిన కాందిశీకుల వివరాలు, వారినిగురించినవా స్తవాలు, పునరావాసం కలిగిందటంలో వస్తున్న సమస్యలను గురించి ఒక కరపత్రం వేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఇతర దేశాలలోని మహిళాసంఘాల సహాయం అర్థించడటానికి యీ కరపత్రాన్ని విదేశాల్లో పంచిపెడతారు.

కాందిశీకులకు పంచిపెట్టటానికి వస్తువులు సేకరించాలనికూడా నిర్ణయించారు.

మరుసటి సమావేశాన్ని మే నాల్గవ తేదీన జరుపుతారు. అప్పటికి శ్రీమతి ఇందిరాగాంధీ అమెరికా పర్యటన ముగించుకొని భారతదేశం వస్తారు.

జాన్సన్‌కు నెహ్రూ సౌహార్ద సందేశం

వాషింగ్టన్, ఏప్రిల్ 27

భారత ప్రధాని నెహ్రూ పంపిన సౌహార్ద సందేశం అమెరికా ప్రెసిడెంటు జాన్సన్‌కు యీ దినం శ్రీమతి యిందిరాగాంధీ అందజేసినారు.

న్యూయార్క్‌లో గతవారం ప్రారంభమైన పారిశ్రామిక ప్రదర్శనలో విదేశ ప్రదర్శకు లందరికీ ప్రాతినిధ్యం వహించిన తర్వాత శ్రీమతి ఇందిర వైట్‌హౌసులో అమెరికా ప్రెసిడెంటును గౌరవార్థంగా సందర్శించినారు.

ప్రెసిడెంటును సందర్శించిన తర్వాత ఆమె వైట్‌హౌసులోని నివాస విభాగానికిపోయి శ్రీమతి జాన్సన్‌తో విస్తారంగా మాట్లాడినారు.

ప్రెసిడెంటు జాన్సన్‌ను శ్రీమతి ఇందిర కలుసుకున్నప్పుడు భారత రాయబారి శ్రీ బి. కె. నెహ్రూ కూడా అక్కడ వుండినారు. శ్రీ నెహ్రూ నుండి అభివాదాలనూ, సౌహార్ద సందేశాన్నీ శ్రీమతి ఇందిర తెచ్చిందని ఆయన అన్నారు.

ప్రెసిడెంటుతో సమావేశం "హ

పోలీపార్టీ సమావేశానికి 40 మంది మాత్రమే హాజరు

ప.బెంగాల్ కమ్యూనిస్టుపార్టీలో తీవ్రపరిణామాలు

(విశాలాంధ్ర విలేకరి)

కలకత్తా, ఏప్రిల్ 26

కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి చే ఎన్నెండుచేయబడ్డ శ్రీ ప్రమోదదాస్‌గుప్త, కోనార్ ప్రభృతులు భారత కమ్యూనిస్టు పేరు ప్రతిష్టలను తమ సొంతంచేసుకొనేయత్నం జరిపిన అక్రమప్రయత్నాలన్నీ నిష్ఫలమయ్యాయని విశ్వసనీయవర్గాల ద్వారా తెలుస్తోంది.

ఈ ప్రభృతులు పశ్చిమ బెంగాల్ కమ్యూనిస్టు సమితి సమావేశాన్ని అక్రమంగా జరిపారు. రెండవరోజు సమావేశం నాటికల్లా 102 మందిసభ్యులలోను, 40 మంది మాత్రమే హాజరయ్యారు. వీరిలోనే తీర్మానాలు ఆమోదించబడ్డాయని యుగాంతర్ పత్రిక తెలియచేసింది.

ఏప్రిల్ 24 వ తేదీన అసగా మొదటిరోజు సమావేశానికి 61 మంది సభ్యులు మాత్రమే హాజరయినట్లు, అధికారపార్టీవైపుక 20 మంది మాత్రమేవున్నట్లు శ్రీ ప్రమోద్‌దాస్‌గుప్త ప్రకటించాడు.

పోలీ. ఆయన చేసిన ప్రకటనను మాని వస్తుకి అక్రమ సమావేశాన్ని మొదటి రోజున 40 మంది సభ్యులు బహిష్కరించారు. రెండవ రోజుకల్లా ఈ 40 మందికి మరో 20 మంది తోడైనప్పటికి ప్రమోద్‌దాస్‌గుప్త, కోనార్ ముగ్గురు 40 కి తగ్గిపోయింది. అంటే రాష్ట్ర సమితిలో వీరికి మైనారిటీ అన్నమాట.

మరో విశేషమేమంటే ఏప్రిల్ 25 వ తేదీ ఉదయం సమావేశంలో జ్యోతిబాసు 24 పరగణాల జిల్లా కార్యదర్శి శ్రీ కనేరాయ్ చాదరీ, బెంగాల్ క్రేడ్ యూనియన్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ నిరంజన్ రాయ్ ఒకవైపు, శ్రీ ప్రమోద్‌దాస్ గుప్త, శ్రీ కోనార్ మరో వైపు నిలబడి పెద్ద పెద్ద కేకలు వేసుకున్నారు.

శ్రీ దాస్‌గుప్త శ్రీ కోనార్‌లు "దాంగే నాయకత్వాన్ని త్రోసి వుచ్చండి" అని ఏప్రిల్ 24 వ తేదీన విడుదల చేసిన ప్రకటనకు శ్రీ జ్యోతిబాసు అత్యంతరం తెలిపారని కూడ తెలుస్తోంది.

"అతిథుల" ముఖా అన్ని సమస్యలైన తమ విశేష అభిప్రాయాలను ప్రకటించే మనకలో ఖాళీలో కంచి వసిచేయటం తమకు సాధ్యపడకపోవచ్చునని శ్రీ జ్యోతిబాసు అత్యంతరం తెలిపటంతో ఈ గడబిడ, కేకలు జరుపబడినాయి తత్ఫలితంగా ఏప్రియల్ 25 వ తేదీ ఉదయం సమావేశం అప్పటికప్పుడే అనుకోకుండా వాయిదావేయబడింది.

24 వ తేదీ రాత్రి మధ్యస్థ పక్షం నాయకులు శ్రీ నిరంజనసేన్, శ్రీ పరోక్‌ముఖర్జీలు కలసుకొని రెండవ రోజు సమావేశానికి హాజరు కారాదని ఎర్పడుచుకున్నారు. ఈ విధంగా సమావేశానికి హాజరు కారాదని నిర్ణయించిన్న వారిలో శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్, శ్రీ బరేన్‌రాయ్ (కలకత్తాజిల్లా పార్టీ కార్యదర్శి) కూడ ఉన్నట్లు తెలుస్తోంది. తత్ఫలితంగా 25 వ తేదీ సమావేశానికి 40 మంది సభ్యులు మాత్రమే హాజరయ్యారు. "దాంగే నాయకత్వాన్ని" అందిస్తూ వీరు తీర్మానాన్ని ఆమోదించారు.

బెంగాల్ రాష్ట్ర సమితిలో మెజారిటీని అక్రమ సమావేశానికి హాజరయ్యేలా శ్రీ కోనార్, శ్రీ దాస్ గుప్త ముఠా చేసిన ప్రయత్నం విఫలమవ్వటంతో దీని పరిణామాలు కొత్తరూపం పొందవచ్చునని వరిశీలకులు భావిస్తున్నారు

మొదటినుండి సమావేశానికి హాజరుకాని మధ్యస్థులో డాక్టరు రణేన్‌సేన్ (ఎం. ఎ.) శ్రీ అపర్బకుంచార్ భట్టాచార్య, శ్రీ దేవిప్రసాద్ ఘోష్‌లు వున్నారు.

మొదటిరోజుజరిగిన సమావేశానికిహాజరైన శ్రీ బరేన్‌రాయ్ (మధ్యస్థ నాయకుడు) జాతీయ సమితిచే నప్పెండ్ చేయబడ్డ "అతివాద" ముఠా కార్యకలాపాలను ఖండిస్తూ ప్రసంగం చేశారు.

కమ్యూనిస్టు ప్రజాతంత్ర సంఘటనలో పరిస్థితి

పత్రికాగోష్ఠిలో శ్రీవై వి కృష్ణారావు వివరణ

హైద్రాబాద్, ఏప్రిల్ 27

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి తీర్మానాలను పత్రికలకు విడుదలచేసిన సందర్భంలో నేడు గానగసభ పార్టీలో పార్టీకున్న బలాన్ని గురించి విలేకరులు అడిగిన ప్రశ్నకు శ్రీ వై. వి. కృష్ణారావు సమాధానం యిస్తూ "కమ్యూనిస్టు ప్రజాతంత్ర సంఘటనలో 52 మంది కమ్యూనిస్టులున్నారు. వీరిలో 30 మంది పార్టీలోనే వున్నారు. 22 మంది సుందరయ్యగారి వెనుక వున్నారు. శాసన సభ్యులలో శ్రీ కల్లపల్లి గిరిప్రసాద్ ఒకరే తటస్థులు, కమ్యూనిస్టు ప్రజాతంత్ర సంఘటనలోని ఇద్దరు ఇండిపెండెంట్లు మాతోనే ఉంటారని ఆశిస్తున్నాం. అందువల్ల సుందరయ్యగారి గ్రూపు విడిపోయిన తర్వాత కమ్యూనిస్టు ప్రజాతంత్ర సంఘటన బలం 32 ఉంటుంది"అన్నారు.

(ఈ వార్తలో లోలిభాగం విస్మృతమైనది-సం.)

నాగిరెడ్డిగారే పబ్లిక్ ఎక్కౌంట్స్ కమిటీ అధ్యక్షులుగా ఉంటారా అని అడిగిన ప్రశ్నకు ఆ విషయం తర్వాత నిర్ణయించబడుతుందని అన్నారు.

మే నెలాఖరులో తిరిగి పార్టీ కార్యవర్గం సమావేశ మయినప్పుడు కమ్యూనిస్టు ప్రజాతంత్ర సంఘటన సమావేశాన్ని పిలువవచ్చని చెప్పారు.

ఈ సంఘటనకు కిసాన్‌సభ, ట్రేడ్‌యూనియన్లు లాగా ప్రజాసంఘాలుగా పరిగణింపబడుతుందని చెప్పారు.

ప్రశ్న: కమ్యూనిస్టు - ప్రజాతంత్ర సంఘటన కార్యక్రమంలో తమకున్న విశ్వాసాన్ని సుందరయ్య గ్రూపువారు తిరిగి పునరుద్ఘాటిస్తే వారిని ఆ సంఘటనలో ఉంచటానికి అంగీకరిస్తారా?

రాజబహదూర్ గౌడ్: అది వైఖరికి సంబంధించిన విషయం. రాజమండ్రి పేరుకు మిల్లులను ప్రయివేటు రంగానికి దారాదత్తం చేయడానికి అంగీకరించటం కమ్యూనిస్టు ప్రజాతంత్ర ఐక్యసంఘటన కార్యక్రమానికి అనుపు నదికాదు.

మరో ప్రశ్నకు ఆయన సమాధానంయిస్తూ "ప్రస్తుత రాష్ట్రకార్యవర్గం 25 మందిలో 10 మంది వెళ్ళిపోయారు. 8 మందిని కో-ఆప్ట్ చేసుకోవటం జరిగింది. కార్యదర్శివర్గం 10 మందిలో ముగ్గురు వెళ్ళిపోయారు. ఇద్దరిని కో-ఆప్ట్ చేసుకోవటం జరిగింది అన్నారు.

మితవాద వర్గానికి చెందిన శాసన సభ్యులు "కమ్యూనిస్టు ప్రజాతంత్ర సంఘటన" కార్యాలయానికి ఇవ్వవలసిన లెవీలను చెల్లించటం మానివేశారు గదా అని ఒక విలేకరి వ్యాఖ్యానించగా, అతివాద గ్రూపుకు చెందినవాళ్ళమని చెప్పుకుంటున్నపార్లమెంటు సభ్యులు.చాలాకాలం క్రిందటే లెవీలు చెల్లించటం మానివేశారని వై. వి. కృష్ణారావు అన్నారు.

"కమ్యూనిస్టు ప్రజాతంత్ర సంఘటన" కార్యాలయానికి అస్తులు ఏమయినా వున్నాయా అని అడిగిన ప్రశ్నకు రెండు వైపు మినహాయించి. కొన్ని పుస్తకాలు, ప్రైజుమినహా ఏమీలేవని. అటువంటి వివరాలను గురించి ఎటువంటి ఆలోచన జరగలేదని చెప్పారు.

మరో ప్రశ్నకు శ్రీ కృష్ణారావు సమాధానం యిస్తూ. సుందరయ్యగారి గ్రూపుతో సహా అన్ని ప్రజాస్వామిక శక్తుల మధ్య కూడ ఐక్యత కోరుకున్నామని అన్నారు.

పంచాయితీ ఎన్నికలలో అరాచక, మితవాద వర్గాల మధ్య సంబంధాలు ఎలా వుంటాయని అడిగిన ప్రశ్నకు, సమాధానం యిస్తూ ఉభయ పక్షాల బలా బలాలు తేలడానికి పంచాయితీ ఎన్నికలలో సాధ్యం కాదని అన్నారు.

చీలిదీనే కార్యకలాపాలు విద్యార్థి,యువజన సంఘాల వరకే వెళ్ళాయని, కిసాన్, కార్మిక ఉద్యమాలమీద చీలిక పడలేదని రాజేశ్వరరావు అహమ్మద్ గౌడ్ అన్నారు. చీలికలను ప్రజా ఉద్యమాలలోకి గొనిపోవాలని మేము కోరటం లేదు. ఆ సందర్భంలో ఐక్యంగా పని చేయటం సాధ్యమనే మేము విశ్వసిస్తున్నాం. మైనారిటీకి చెందిన వారు చేసే సిద్ధాంత సంబంధమయిన ప్రకటనలను వాటికి సమాధానాలతోపాటు విశాలాంధ్రపత్రికలో ప్రచురిస్తున్నామని, ప్రజా సమస్యలపై చేసిన ప్రకటన లన్నింటినీ ప్రచురించుతున్నామని అన్నారు.

జపాన్ ఉక్కు మిల్లులకు భారత కాకిరాయి ఎగుమతి

టోకియో, ఏప్రిల్ 27

జపాన్‌లోని ప్రధానమయిన ఉక్కుమిల్లులు ఒరిస్సాలో కిరుబుకు గనులనుండి 85 వేల టన్నుల ముడి యినుమును దిగుమతి చేసుకొనేందుకు భారత దేశంతో కుదిరిన ఒప్పందాలపై నేడు సంతకాలు పూర్తిఅయ్యాయి.

ఈ విషయాన్ని ఒక ప్రముఖ జపాన్ ఉక్కు కంపెనీ వెల్లడించింది.

60 శాతం ఇనుం ఉన్న కాకిరాయి ధర టన్ను 1 కి 55 షిల్లింగుల 6 పెన్నీలని ఆ కంపెనీ ప్రతినిధి చెప్పారు.

ఈ సంవత్సరం జూలై నుండి వచ్చే సంవత్సరం జూన్ వరకు ఎగుమతి జరుగుతుంది.

1958 కుదిరిన ఒప్పందం ప్రకారం జపాన్ 20 లక్షల టన్నుల కాకిరాయిని దిగుమతి చేసుకోవలసి వుంటుందని ఆ ప్రతినిధి అన్నారు

కొచ్చిన్‌లో 3 వేల మురికార్మికుల సమ్మె

కొచ్చిన్, ఏప్రిల్ 27

మట్టంచెరీలోని వివిధ ఎగుమతి కొట్లలో పనిచేసే కొచ్చిన్ మజా కార్మిక సంఘానికి చెందిన సుమారు మూడు వేలమంది కార్మికులు నిన్నటినుండి నిరవధికంగా సమ్మె చేస్తున్నారు.

ధరల కనుగుణంగా వేతనాలను పెంచాలనీ, పనికి కనీస గ్యారంటీ ఉండాలనీ, వీరు డిమాండు చేస్తున్నారు.

సంఘ అధ్యక్షులు శ్రీ ఎం. కె. రాఘవన్ కార్మికుల సమ్మె మూలకంగా కొచ్చిన్‌రేవులో పని దెబ్బతిన్న దన్నారు.

కొబ్బరితాళ్ళు, అడవి నరుకుళ్ళు, కొబ్బరి నూనె, ఆహారధాన్యాలు మొదలైన వస్తువుల ఎగుమతి, సమ్మె వలన దాదాపు స్థంభించిపోయిందని అయన తెలియజేశారు.

రాజబహదూర్ గౌడ్ మగ్దుంల పర్యటన

మహబూబ్‌నగర్ జిల్లాలో

హైద్రాబాద్, ఏప్రిల్ 27

ట్రేడ్‌యూనియన్ నాయకులు మగ్దుం మొహియుద్దీన్, ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గ సభ్యులు డాక్టర్ రాజబహదూర్ గౌడ్‌లు మే 10, 11 తేదీలలో మహబూబ్‌నగర్ జిల్లాలో పర్యటిస్తారు.

బహిరంగ సభలలో పాల్గొనటంతోపాటు, జిల్లా కమ్యూనిస్టు విస్తృత సమితి సమావేశంలో పాల్గొంటారు.

డి. యం. కె. హిందీ వ్యతిరేకాందోళన త్వరలో రద్దు

మద్రాసు, ఏప్రిల్ 25

ప్రజలమన్నేంద్ర కజగం తన హిందీవ్యతిరేకాందోళనను ఉపసంహరణగా మానుకోవచ్చునని, వచ్చే జూన్‌నెలలో ఆపార్టీనాయకుడు శ్రీఅన్నాదొరై జైలునుంచి విడుదలకాగానే ఆ నిర్ణయం ప్రకటింప బడుతుందని నమ్మకంగా తెలుస్తూంది.

ఆయన సన్నిహిత మిత్రులు కొందరు జైలులో కలుసుకొన్నప్పుడు శ్రీ అన్నాదొరై ఈ విషయాన్ని వారికి సూచించారట.

తమ ఆందోళన వలన "హిందీ దాడి" ప్రమాదం గురించి ప్రజలకు భీతిలో పెద్దలకు కూడ హెచ్చరిక కలిగి కావలసిన పని తీరిందని. దాని నింకా కొనసాగించడం అనవసరమేగాక కజగం ఆనవరం.గా ఎన్నికలకు ముందు అనిపోవడానికి మూలం కాగలదని ఆయన అభిప్రాయంగా తెలుస్తోంది.

ఈ ఆందోళనను అణచివేయడానికై కాంగ్రెసువర్గీయులు కొనసాగించిన కార్యక్రమం గనక దానిని మానవలసినదిగా శ్రీ రాజాజీ చెప్తున్నట్లు ఇదివరకే తెలుసు. ఎన్నికలలో విజయం పొందితే అంతకంటె పెద్ద హిందీ వ్యతిరేక విజయం వుండదని ఆయన చెప్తున్నారు. ఈ ఆందోళనలో కజగం తన బలాన్ని దుర్వినియోగం చేయడమేనని ఆయన అభిప్రాయం.

శాంతియుత కార్యాలకు అణుశక్తి వినియోగం

మాస్కో, ఏప్రిల్ 25

అణుశక్తియొక్క శాంతియుత వినియోగాలలో అంతర్జాతీయ సహకారానికి యుక్రెయిన్ కాంగ్రెస్ పాల్గొన్న పరిశోధనలు తోడ్పడగలవని భారత అణుశక్తి కమిషన్ అధ్యక్షులు శ్రీ హోమీ బాబా అన్నారు.

అణుదర్శిక కృతమైన వత్తిగింజల అణుదర్శిక ప్రసారంతో ఆయనకు పరిచయమైన తర్వాత, లాంగ్‌స్టేపుల్ వత్తిజాతిని ఉత్పత్తి చేసే సమస్యను పరిష్కరిస్తున్న భారత దేశానికి తన అనుభవం ప్రత్యేకంగా ఆసక్తిదాయకమని ఆయన అన్నారు.

అణుశాస్త్రజ్ఞుల తాష్కెంట్ సమావేశం విజయవంతమైందని ఆయన అన్నారు.

అమెరికా, సోవియట్ యూనియన్, బ్రిటనుల ప్రయత్నాదినేతలు అణుదర్శిక వస్తువుల ఉత్పత్తిని తగ్గించే విషయంమీద చేసిన ప్రకటనల వల్ల యేర్పడిన పరస్పర సదవగాహనా వాతావరణం యీ విజయానికి తోడ్పడిందని ఆయన అభిప్రాయ పడినారు.

ప్రపంచ మహాసభ వెంటనే జరగాలని 70పార్టీల డిమాండ్

విచ్ఛిత్తికి చైనా కమ్యూనిస్టుపార్టీ యత్నం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27

ప్రపంచ కమ్యూనిస్టుపార్టీల మహాసభ వెంటనే జరగాలన్న ప్రతిపాదనను ఇంతవరకు 70 కమ్యూనిస్టుపార్టీలు బలపరచాయని విశ్వసనీయంగా ఇక్కడ తెలుస్తూంది. వీటిలో భారత కమ్యూనిస్టుపార్టీ కూడ ఉంది.

ప్రపంచ కమ్యూనిస్టుపార్టీల మహాసభ జరగాలని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ చేసిన ప్రతిపాదనకు చైనా ఇంతవరకు సమాధానమివ్వలేదు. అటువంటి మహాసభను జరపాలన్న ప్రతిపాదనను చైనా పార్టీ వ్యతిరేకించినప్పటికీ, దానిని "కాలయాపన" చేయటం ద్వారా విచ్ఛిన్న పరచాలని చైనాపార్టీ ప్రయత్నిస్తున్నది.

ఇంతకు ముందు అమోదించినట్లు ఈ సంవత్సరం జూన్ నెలలో సోవియట్, చైనాపార్టీల మధ్య రెండవసారి ద్విపక్షసంభాషణ సాగాలని, ఆ తరువాత ఈ సంవత్సరం ఆరు రాలు కాలంలో ప్రపంచ పార్టీల మహాసభ జరగాలనేది సోవియట్ ప్రతిపాదన.

ఈ సంవత్సరం అమరాలు కాలంలో ద్విపక్ష సంభాషణలు సాగాలని, సన్నాహకసభ వసంత ఋతువులో జరగాలని, ఆ తరువాత ప్రపంచ పార్టీల మహాసభ జరిపేందుకు తగిన తేదీని నిర్ణయించాలనేది చైనా వైఖరని తెలుస్తూంది.

మహాసభ వెంటనే జరపాలన్న విషయంలోనేకాక, ఆ మహాసభలో పాల్గొనే విషయమైనా కూడ చైనా కమ్యూనిస్టు పార్టీకి, మిగతా కమ్యూనిస్టుపార్టీల మధ్య విభేదాలు తలెత్తాయి. ముఖ్యంగా సన్నాహక మహాసభకు ఎవరిని ఆహ్వానించాలనే దానిపై వీరి మధ్య విభేదాలు పొడచూపాయి.

1960 ప్రపంచ పార్టీల మహాసభ సన్నాహక కమిషన్‌లో భారత దేశంతో సహా పాల్గొన్న 27 దేశాల పార్టీలను ఈసారి కూడ ఆహ్వానించాలని సోవియట్ పార్టీతో సహా మెజారిటీ పార్టీలు కోరుతున్నాయి.

చైనా పార్టీ మాత్రం 17 దేశాల పార్టీలను మాత్రమే ఆహ్వానించాలని పట్టుబట్టుతుంది. చైనా ఆహ్వానించాలన్న పార్టీలు ఇవి 13 సోవియట్ దేశాల పార్టీలు. జపాను, ఇండోనీషియా, ఫ్రాన్సు ఇటలీ దేశాల పార్టీలు.

అయితే, సోవియట్ దేశాలు 13 మాత్రమే నని చైనా చేస్తున్న వాదనను సోవియట్ పార్టీ అమోదించలేదు. యుగోస్లావియా పార్టీ కార్యక్రమంలో కొన్ని రివిజిస్టు ధోరణులున్నప్పటికీ యుగోస్లావియా కూడా సోవియట్ దేశమేనని సోవియట్ పార్టీ చెప్తుతోంది.

1957 మహాసభలో యుగోస్లావియా పాల్గొంది. అయితే 1960 మహాసభలో పాల్గొనలేదు. మహాసభలో పాల్గొనాలని వాంఛించే ఇతర కొత్త పార్టీల విషయంలో వలెనే యుగోస్లావియా పాల్గొనే విషయమై కూడ ఇప్పుడుజరగనున్న మహాసభ నిర్ణయించవలసి ఉంది.

'షేక్ అబ్దుల్లాతో రాజకీయ స్థాయిలో వ్యవహరించాలి'

శ్రీ శాస్త్రి అభిప్రాయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27

కాశ్మీర్ విషయంలో "షేక్ అబ్దుల్లా ఒక నిర్ణయానికి వచ్చి ఉంటారనీ, ఈ విషయమై వర్చించటానికి పూర్తి అవకాశాలు యివ్వాలని తా నభిప్రాయపడుతున్నట్లు కేంద్రమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నేడు రాజ్యసభలో చెప్పారు.

షేక్ అబ్దుల్లా చేసిన ప్రసంగాలపై వచ్చిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ శ్రీ శాస్త్రి విడిపోవాలని ఏ పౌరుడు ప్రచారం చేసినా ఏ దేశమూ అంగీకరించవదని స్పష్టం చేశారు.

న్యాయశాస్త్రరీత్యా అవసరమైన ఏ చర్యయినా తీసుకుంటాం, కానీ ప్రస్తుతపరిస్థితిలో యీ విషయమై (అబ్దుల్లా) రాజకీయస్థాయిలో వ్యవహరించవలసి ఉందన్నారు.

అబ్దుల్లా విడుదలను గురించి వచ్చిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ. అతనిని ఎంత కాలం జైలులో నిర్బంధిందానే ప్రశ్న ఎదురౌతున్నదనీ, అటువంటి పరిస్థితులను ఎదుర్కోటానికి తయారుగా ఉండాలనీ, అటువంటి వాటిని వీలైనంతవరకు శాంతియుతంగా పరిష్కరించడానికి పూనుకోవాలనీ చెప్పారు.

ప్రధాని నెహ్రూతో చర్చలు జరపటానికి షేక్ అబ్దుల్లా ఏప్రిల్ 29 వ తేదీన ఢిల్లీ వచ్చినప్పుడూ, ఆహ్వానిస్తూనాగానీ, వ్యతిరేకిస్తూగానీ ప్రదర్శనలు జరపవద్దని ఈ సందర్భంలో ప్రజలకు శ్రీ శాస్త్రి విజ్ఞప్తి చేశారు.

"స్వతంత్ర కాశ్మీర్ విదేశీ కుట్రకు ఆలవాలం కాగలదు"

న్యూయార్క్ టెలివిజన్ గోష్ఠిలో శ్రీమతి ఇందిరాగాంధి స్పష్టీకరణ

న్యూయార్క్, ఏప్రిల్ 26

స్వతంత్ర కాశ్మీర్ విదేశీ కుట్రకు ఒక కేంద్రం అవుతుందని, అందువల్ల అటువంటి ప్రతిపాదనను గురించి భారతదేశంలో ఎవరూ ఊహించటంగానీ, పరిశీలించటంగానీ జరగలేదని శ్రీమతిఇందిరా గాంధి నేడొక టెలివిజన్ గోష్ఠిలో స్పష్టం చేశారు.

అనేక మిత్రదేశాలు ఆ ప్రతిపాదనను చేసినా దానివల్ల వుద్వేగం అయ్యే వరికామాల ధృష్ట్యా, ఆ ప్రతిపాదనకు భారతదేశం అంగీకరించడలేదని చెప్పారు.

ప్రతి విషయంలోనూ మొండిపట్టుదలను వహించటంవల్ల భారతదేశానికి సమస్యకంటే పోయిన కాశ్మీర్ సమస్యను గురించి ఆలోచించేటప్పుడు, యావత్తు ఉపఖండానికి వచ్చే పరిణామాలనుదృష్టిలోపుంచుకోవాలనిఅన్నారు.

"తాను భారత ప్రధాని కాగోరటం లేదు"ని ఒక ప్రశ్నకు ఖచ్చితంగా ఆమె సమాధానం యిచ్చారు.

"మీ పార్టీ ఆ బాధ్యతను మిమ్మల్ని నియమించితే, ఆ బాధ్యతలను నిర్వర్తిందదానికి నిరాకరిస్తారా అని అడిగిన ప్రశ్నకు, అంత ఒత్తిడి ఉండటం అసంభవం అని నవ్వుతూ సమాధానం యిచ్చారు.

"మాటికి 90 వంతుల మేరకు నిరాకరిస్తాను" అని కూడ అన్నారు.

భారతదేశంలో మత పాపురుష్య పరిస్థితి చైనా, సోవియట్ విభేదాలు, చైనా - భారత సంబంధాలు, తదితర విషయాలను గురించి అరగంట కార్యక్రమంలో అనేక ప్రశ్నలడిగారు.

ప్రధాని నెహ్రూ వారసుని గురించి అడిగిన ప్రశ్నకు ఇలా సమాధానం యిచ్చారు:

"ఆయన ఇప్పుడు పూర్తిగా కోలుకున్నారు ఆయన పనిని ఆయన చూచుకుంటున్నారు. కాలపరిమితి లేకుండా ఆయన ఆ పదవిని కొనసాగిస్తారా లేదా అనే విషయం పార్టీపై ఆధారపడి వుంటుంది. వారుణ్ణి నియమించడానికి ఆయన ఎప్పుడూ వ్యతిరేకే. ఆయన తర్వాత ఎవరనేది నిర్ణయం చేయవలసింది పార్టీ. ఆయన ఇప్పుడు తన బాధ్యతలనుండి తొలగినా, ఆయన రాజకీయాలను ముందుకు తీసుకుపోవడానికి భారత దేశంలో తగు ప్రాతిపదిక ఏర్పడింది. నెహ్రూ తర్వాత ఎవరు వస్తారు అనే విషయాన్ని గురించి చెప్పటం మంచిది కాదు. ఆయన తర్వాత ఆ బాధ్యతలను నిర్వర్తించ గలవారు దేశంలో వున్నారు. వారందరూ ఐక్యంగా పని చేయటం అన్నది ప్రధాన విషయం."

ఆమె యింకా యిలా అన్నారు.

ఇటీవల భారత దేశంలో జరిగిన మత కలహాలు సమస్యల్ని కలవర పెట్టాయి. భారత సర్వాం. అక్కడక్కడా కొన్ని ఘర్షణలు జరిగినంత మాత్రాన భారత దేశం అవలంబిస్తున్న లౌకిక ప్రజాస్వామ్య విధానం, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం భగ్నమయిందని అనుకోరాదు.

ప్రశ్న: ప్రధాని కావటం మీకు యిష్టమేనా?

గాంధి: లేదు.

ప్రశ్న: మీ పార్టీ ఆ బాధ్యతలను నిర్వర్తించమని నియమించితే?

గాంధి: నేను పార్లమెంటు సభ్యురాల్ని కాదు. ప్రధాని పార్లమెంటు సభ్యుడై వుండాలి.

ప్రశ్న: అత్యధిక సంఖ్యాక ప్రజలుకోరితే?

గాంధి: అంత ఒత్తిడి వుంటుందని అనుకోవలేదు. మాటికి 90 పాళ్ళు నిరాకరిస్తాను.

"కృష్ణమేననని గురించి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ "పార్టీలో అయనకు స్థానం లేదు, అదే పరిస్థితి ఇప్పుడూ వుంది"అన్నారు.

ప్రశ్న: మీ చైనా, మీ తండ్రి చైనా అయనకు ఎక్కువ పలుకుబడి ఉన్నదనే మాట వాస్తవమేనా?

గాంధి: నిజంకాదు.

అమెరికా పాకిస్తాన్‌పట్ల పక్షపాతం చూపుతున్నదని న్యూయార్క్ టైమ్స్ పత్రికావిస్తున్న ఇంటర్వ్యూలో అన్నమాటలను ఆమె దృష్టికి తేగా: భారత ప్రజలు అలా అని భావిస్తున్నారని తాను చెప్పానని అన్నారు.

ప్రశ్న: అలా అనుకోవటానికి ఆధారం ఏమిటి?

గాంధికి బదులుగా అమెరికా ప్రతినిధులు ప్రసంగాలవల్ల అమెరికా పక్షపాతం ద్యోతకమవుతున్నది.

కాశ్మీరును సంబంధించిన కొన్ని మాటా సత్యాలను అమెరికా విస్మరించినట్లున్నది, కాశ్మీర్ ప్రజలు తమ ఆకాంక్షల్ని వ్యక్తంచేయడానికి భారతదేశంతరస్కరించలేదు.కాశ్మీర్‌లో మూడు సార్లు సాధారణ ఎన్నికలు జరిగాయి. కాగా పాకిస్తాన్‌లో ఒక్కసారికూడా ఎన్నికలు జరగలేదు.

కాశ్మీర్ భారతదేశంలో ఒక భాగం. అందువల్ల స్వయం నిర్ణయహక్కు అనే ప్రశ్నరాదు. దేశంలోని మిగతా భాగాలకే సూత్రాలు వర్తిస్తాయి అదే సూత్రాలు కాశ్మీర్‌కు వర్తిస్తాయి. దక్షిణాది రాష్ట్రాలు అమెరికా నుండి విడిపోవడానికి సన్నద్ధమయినపుడు యుద్ధం పరకు అమెరికా ప్రభుత్వం వెళ్ళిన సంగతి మీకు, ప్రపంచ ప్రజలందరికీ తెలుసు.

ఐ. రా. స. పరిశీలన క్రింద కాశ్మీర్‌లో జనవాక్య సేకరణ జరగాలని తీర్మానం జరిగిన మాట వాస్తవమే అయితే,పాకిస్తాన్ ఆక్రమించుకు కూర్చున్న భూభాగాలనుండి ఆ సైన్యాలు వైదొలగాలని కూడా తీర్మానంలోవుంది. కాని పాకిస్తాన్ తన సైన్యాలను ఉపసంహరించుకోలేదు.

ఆ తర్వాత పరిస్థితులు మారాయి. చైనా రంగం మీదికి వచ్చింది.

షేక్ అబ్దుల్లాను తిరిగి అరెస్టు చేయాలనే ఆలోచనలేదు. ఆయన విడుదల మా అంతర్గత సమస్య. కాశ్మీరు సమస్యను గురించి చర్చలకు భారతదేశం ఎప్పుడూ సుముఖంగానే వుంది. అందువల్ల మా వైఖరిలో సడలింపు వచ్చిందనుకోవడం తప్పు.

అబ్దుల్లాతో మాట్లాడేవరకు ఆయన ఉద్దేశం ఏమిటో చెప్పటం సాధ్యం కాదు.

ప్రశ్న: భారతదేశానికి ఆయుధాలను సప్లయిచేసే ప్రధాన దేశంగా అమెరికాయే వుంటుంది. కాని, రష్యా కాదని చౌవన్ అమెరికా పర్యటన సందర్భంలో భారతదేశం అమెరికాను హామీ ఇస్తుందా?

గాంధి: అందుకు సంబంధించిన వివరాలన్నీ నాకూ తెలియవు.

సోవియట్ రష్యాతో మా వాణిజ్యం అభివృద్ధి అవుతున్నది. మిగ్ విమానాల ఫ్యాక్టరీ నిర్మాణ ప్రారంభం ఇంకా కాక పోయినా, ఆ విషయంలో పురోభివృద్ధి కన్పిస్తున్నది.

భారతదేశంపై చైనా దాడిచేసినప్పుడు చైనాను అరికట్టడానికి రష్యా ప్రయత్నించింది. రష్యా-చైనాల మధ్య హాట్ లైన్ ఉన్నదీ లేనిదీ పత్రికలను చదివి చెప్పటం కష్టం.

చైనా - సోవియట్ సిద్ధాంత విభేదాలు భారత కమ్యూనిస్టుపార్టీని చీల్చాయి.ఏమయినా ఇప్పుడే ఆ విషయాన్ని గురించి చెప్పటంకష్టం. కేరళలో మినహా భారత కమ్యూనిస్టులు పెద్దగా పురోగమించింది ఎక్కడా లేదు.

ఈసారి గనుక తిరిగి చైనా భారతదేశంపై దాడి జరిపితే, పశ్చిమ దేశాలు భారత దేశానికి అండగా నిలుస్తాయనే నేను ఆశిస్తున్నాను.

పశ్చిమ పాకిస్తాన్ మత కల్లోలాల్లో 15 వేలమంది బలి

జమ్మూ, ఏప్రిల్ 27

పశ్చిమ పాకిస్తాన్ మతకల్లోలాలలో పైనరిటీ మతస్తులు మొత్తం 15 వేల మందికిపైగా బలయినట్లు ఇప్పు డిక్కడికి వార్తలందుతున్నాయి.

రాందిర్ సింగ్‌పురా వద్ద సరిహద్దులను దాటి జమ్మూలో ప్రవేశించిన ఈము పాకిస్తాన్‌లో అనుభవించిన బాధలను గురించి నేడిక్కడ పోలీసులకు వివరించారు.

అజ్మీరు సమీపంలో రెండు లారీలు ఢీకొన్న పలితంగా రక్తి ప్రమాదాలు తగిలాయి.

గుంటూరులో మే దినోత్సవ సభ

గుంటూరు, ఏప్రిల్ 2.

గుంటూరుపట్టణంలో మే దినోత్సవం సందర్భంగా 1 వ తేదీనాడు గాంధిపార్కులో సాయంత్రం 6 గంటలకు బహిరంగసభ జరుగనుంది. సభలో రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ పంచ్చ రాజేశ్వరరావు, గుంటూరు జిల్లా కమ్యూనిస్టు సమితి కన్వీనర్ శ్రీ మేడూరపల్లి శ్రీకృష్ణ ఉపన్యసిస్తారు.

రష్యాలో శాస్త్రపురోగతి

మాస్కో, ఏప్రిల్ 26

ప్రభాసన శాస్త్రంలోనూ, అణుధార్మిక, జీవ శాస్త్రంలోనూ సోవియట్ శాస్త్రజ్ఞులు వేగంగా పురోగమిస్తున్నారని కాశీ విశ్వవిద్యాలయ జంతుశాస్త్ర ఆచార్యులు డాక్టర్ యస్. పి. రాయ్‌చౌధురీ నిన్న యిక్కడ అన్నారు.

భారత సోవియట్ సాంస్కృతిక ఒప్పందం మేరకు డాక్టర్ రాయ్‌చౌధురీ సోవియట్ యూనియన్‌లో మూడువారాలు గడిపినారు. ప్రభాసన శాస్త్రంలో రైబెంక్ ప్రతిపాదించిన అశాస్త్రీయ సిద్ధాంతాల వలన వెనుకబడిన సోవియట్ శాస్త్రజ్ఞులు ఆ నష్టాన్ని భర్తీ చేసుకున్నారని ఆయన అన్నారు.

భారతదేశానికి పశుపుల పెంపకం లోనూ, కోళ్ళ పెంపకంలోనూ బ్రహ్మాండమైన సమస్యలు వున్నాయి. కనుక, పశు ప్రజననం రంగంలో యీ నాటి సోవియట్ పరిశోధనల నుండి భారతదేశం చాలా నేర్చుకోవచ్చు.

అణు వార్మిక జీవశాస్త్రంలో కూడా పరిశోధనను తీవ్రతరం చేయడానికి భారతదేశంలో మంచి అవకాశం వుంది.

ఈ రంగంలో భారత దేశంలో కొన్ని కేంద్రాలలో మేము ఈ పరిశోధన చేస్తున్నాము. కానీ అది చాలా అల్పస్థాయిలో వుంది. శాస్త్రీయపరిశోధనలోని యీ అంశానికి యెక్కువ దోహదం యివ్వవలసిన అవసరం వుంది.డాక్టర్‌రాయ్‌చౌధురీయంకాయిలాఅన్నారు: "యిక్కడ ప్రజనన శాస్త్రంలో పరిశోధనలు చేస్తున్న అనేక భారతీయ విద్యార్థులను నేను కలుసుకున్నాను

చిత్తూరు హైవేస్ పనివారి సభ

తిరుపతి, ఏప్రిల్ 21

ఆంధ్రప్రదేశ్ హైవేస్ ఎంప్లాయీస్ యూనియన్ చిత్తూరు జిల్లాశాఖ తృతీయ మహాసభ చిత్తూరు తరోపనుమన జరిగినది. శాసన సభ్యులు శ్రీ సి. కె. నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు. మహాసభకు జిల్లాలోని పనివారి డివిజన్లనుంచి 245 మంది ప్రతినిధులు హాజరైనారు. ప్రదేశ్ హైవేస్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి శ్రీ కె. గోపాలకృష్ణ మూర్తి మహాసభను ప్రదేశ్ యూనియన్ పక్షాన ప్రారంభించారు.

శ్రీ సి. కె. నారాయణరెడ్డి అధ్యక్షులుగాను, శ్రీ సి. నాగయ్య ప్రధాన కార్యదర్శిగాను, మరి 19 మంది కార్యనిర్వాహకవర్గ సభ్యులతో మహాసభ కార్యవర్గాన్ని ఎన్నుకొంది.

గంపలగూడెం పంచాయతీ

కృష్ణాజిల్లా తిరువూరు తాలూకా గంపలగూడెం పంచాయతీకి యీ క్రింద పుదహరించినవి నష్టయినదేయుదుకుగాను ది 7-5-64 వ తేదీ సాయంత్రం 3 గంటలవరకూ సీలువేయబడిన టెండర్లు సదరు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే తీసుకొనబడి అదే రోజు సాయంత్రం 3-30 గంటలకు తెరువబడును. డిపాజిట్టు కట్టని టెండర్లు అంగీకరించబడవు. తదితర వివరములు పంచాయతీ పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును. గవర్నమెంటు అప్రూవుడు కంపెనీనుండి మెషిన్‌తో చేయబడినవి.

1. (ఎ) ఆర్. సి. సి పైపులు 2 అ. డయామీటరు, 24 అ. పొడవు.

(బి) ఆర్. సి.సి పైపులు 1½ అ. డయామీటరు. 75 అ. పొడవు.

(సి) ఆర్. సి. సి. పైపులు 1 అ. డయామీటరు. 75 అ. పొడవు.

పైవాటికి డిపాజిట్టు రు 60-00.

2. హోడ్జసన్‌లో తయారుచేయబడిన 4 టన్నుల బరువుకలిగిన రోడ్డురోలరు హ్యాండిలోనూ డిపాజిట్టు రు. 20-00.

3. రేరు పికిన్‌హోల్ ఆల్‌మైరా రు15-00

చంద్ర కోటేశ్వరరావు, బి.ఏ.
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

టెండరు నోటీసు

మానికొండ గ్రామ పంచాయతీ

ఈక్రింద పనులు చేయుటకు సీలు వేయబడిన టెండర్లు 4-5-1964 వ తేదీ సాయంత్రము 4 గంటలకు మానికొండ గ్రామపంచాయతీ కార్యనిర్వాహకోద్యోగిచేగాని, వారిచే నియమింపబడిన మరియొకరిచేగాని పంచాయతీ ఆఫీసునందు టెండర్లు స్వీకరించబడును. టెండరుతోపాటు ఎస్టిమేటు మొత్తమునకు నూటికి రు. 5 లు చొప్పున ధరావతు చెల్లించవలయును తదితర విషయములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

క్ర సం	పని పేరు	ఎస్టిమేటు మొత్తం
1.	హరిజనవాడలో పార్కు నిర్మించుట	రు. 1880
2.	మెయిన్ బజారుకు ఆర్. సి. స్లాబు కల్వర్టు, మరియు నేమ్ బోర్డు నిర్మించుట	రు. 2300

(సం.) కె. శ్రీపన్నారాయణ
కార్యనిర్వాహకోద్యోగి, మానికొండ.

రేడియో

గురువారం, ఏప్రిల్ 30

శక 1886 వైశాఖ 10

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం; 6-40 ఆం. వా: 6-45 రాష్ట్రగీతం; 6-55 సూక్తిముక్తావళి; 7-00 తె. వా: 7-15 ప్రసార విశేషాలు; 7-20 చతురంగం; 7-30 తె. అర్. లక్ష్మి; 8-00 ఆం. వా; 8-15 ప్రాంజలి; 8-30 నాదస్వరం; 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 హైం. రిలే; 1-00 నాదస్వరం; 1-30 లలితసంగీతం; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాం. వా; 6-15 నేటి విశేషం; 6-20 గ్రామస్థుల కార్యక్రమం; 7-00 తె. వా; 7-15 గ్రామస్థులకు; 7-30 హైం. రిలే; 7-45 మ. రిలే; 8-30 ఫి. రిలే; 8-40 ఫిల్మ్‌సంగీతం; 8-55 ప్రస్తుతాంశం; 9-00 ఆం. వా; 9-15 ఆంగ్లమున; 9-25 లలితసంగీతం; 9-30 అఖిలభారత నాటక కార్యక్రమం; 10-30 ఆం. వా; 10-35 సమాప్తి - జనగణమన.

హైద్రాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ; 6-40 ఆం. వా; 6-45 వి. రిలే; 6-55 సూక్తిముక్తావళి; 7-00 తె. వా; 7-15 భక్తిపాటలు; 7-30 లలితసంగీతం; 7-45 సంగీతశిక్షణ; 8-00 ఆం. వా; 8-15 వి. వలె; 8-30 వి. వలె; 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు; 1-00 స్త్రీలకు (ఉర్దూ); 1-30 లలితసంగీతం; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 హైం. వి. వలె; 2-10 ఉ. వా; 2-20 హైం. వి. వలె; 2-30 సమాప్తి.

6-00 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాం. వా; 6-15 ప్రస్తుతాంశం; 6-20 దహల్‌సహల్ (ఉర్దూ); 7-00 తె. వా; 7-15 మహాభారత శ్రోతలకు; 7-30 హైం. వి. వలె; 7-45 మ. రిలే; 8-30 ఫి. రిలే; 8-40 విరామసంగీతం; 8-45 కుమార్ గంధర్వ; 8-50 ఈరోజు పార్లమెంట్; 8-55 ప్రస్తుతాంశం; 9-00 ఆం. వా; 9-15 ఉ. వా; 9-30 అఖిలభారత నాటక కార్యక్రమం; 10-30 ఆం. వా; 10-35 సమాప్తి - జనగణమన.

హైద్రాబాద్ - బి

కడప

252.1 మీ (1190 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సాయంత్రం 6-00 నుండి రాత్రి 9-30 వరకు

89.42 మీ (3355 కిలోసై)

ఏజెంట్లు కావలెను

మా యొక్క 'వెనీస్' వాచీలు, పైంటీలు అరుదార్డర్లుకొ చేయుటకు ఏజెంట్లు కావలెను. ప్రతివాచీకి రు. 20/- కమీషను యివ్వబడును. ఉచిత క్యాటలాగు మరియు కమీషను షరతులకు వ్రాయండి.

VENICE WATCH SERVICE
P. B. No. 3623
Girigaum, Bombay-4.

ఆంధ్రబ్యాంకు లిమిటెడ్

(రిజిస్టర్డు ఆఫీసు: 11/526. కంటోన్‌మెంట్‌రోడ్. మచిలీపట్నం)
సెంట్రల్ ఆఫీసు: హైద్రాబాద్ (ఎ. పి.)

మా 81 వ బ్రాంచి
పామిడిలో
(అనంతపురం జిల్లా)

ఈ రోజున
ఉదయం
10.30 గంటలకు
అనంతపురం జిల్లాకలెక్టరు
శ్రీ యం. యం. హక్ గారిచే ప్రారంభింపబడును.
ఈ బ్రాంచి విదేశమారకముతోసహా అన్నిరకముల బ్యాంకింగ్ వ్యాపారములు చేయును.

కె. యస్. దత్ చైర్మన్ | టి. ఆర్. భగవత్ జనరల్ మేనేజరు.

రమ్యమైన 2 వ వారం
శ్రీనివాస - విజయవాడ * శ్రీకృష్ణ - రాజమండ్రి
చాంద్ - కర్నూలు
చిట్టచివరివారా పూర్తి సన్నివేశాలలో పుంజుతూ, నుండె కుట్లుపుట్టించే సన్నివేశాలు, మనోహరమైన ప్రకృతి దృశ్యాలుగల
గీతాంజలి పిక్చర్స్‌వారి
కోహ్‌హారా
సహిదా రహిమాన్ * బిశ్వజిత్ * లలితాపవార్ మొదలగువారు.
హార్దిక్ ప్రణాంజ ఫొటోగ్రఫీ కనులకు విందు
హేమంతకుమార్ సంగీతం చెవులకు విందు
బిరేన్‌నాగ్ దర్శకత్వం మనసుకు విందు
అవి అన్నీ ఇందులో వున్నాయి.
ఫిల్మ్ ఫ్రొడక్షన్స్.
SUVARNA

పక్షిణ భారత హిందీ ప్రచారసభ

ప్రవేశిక పరీక్షాఫలితాలు

మద్రాసు, ఏప్రిల్ 28

ఈ ఏడాది ఫిబ్రవరిలో జరిగిన దక్షిణ భారత హిందీ ప్రచారసభవారి ప్రవేశిక పరీక్షలో దిగువసంఖ్యలవారు ఉత్తీర్ణులయ్యారు.

ఒకటోక్లాసు: 751 1146 1355 1422 1835 1905 2562 3847 3929 3923 4413

రెండోక్లాసు: 6 9 10 13 నుండి 16 18 20 22 నుండి 26 29 30 32 33 35 36 37 39 42 44 నుండి 47 50 53 55 56 58 నుండి 63 71 72 74 నుండి 77 80 86 88 89 90 92 94 95 96 100 01 02 05 08 11 14 17 18 20 22 25 27 28 29 30 32 నుండి 36 38 నుండి 43 45 47 48 49 51 52 53 55 59 నుండి 62 65 68 నుండి 73 77 80 81 89 93 95 96 203 05 13 15 16 18 నుండి 21 23 27 29 30 32 34 35 39 41 42 43 54 56 నుండి 58 63 66 నుండి 75 81 82 84 85 87 88 92 94 95 98 300 07 నుండి 11 17 18 19 21 22 25 నుండి 29 31 36 37 39 41 46 48 51 56 57 58 60 61 65 66 84 85 89 91 93 95 నుండి 98 401 02 07 08 10 నుండి 15 18 20 22 23 24 26 28 32 34 36 నుండి 42 46 47 51 53 54 59 60 64 69 నుండి 71 73 నుండి 78 80 81 88 నుండి 92 94 96 98 500 01 08 09 10 12 15 17 18 19 21 22 23 25 నుండి 29 32 36 37 38 41 నుండి 44 46 నుండి 51 53 నుండి 57 59 60 64 71 75 77 78 82 నుండి 85 92 నుండి 95 98 99 600 నుండి 02 06 నుండి 08 10 13 నుండి 15 17 18 22 నుండి 25 30 నుండి 33 35 38 నుండి 40 44 46 49 నుండి 51 54 58 నుండి 60 62 64 65 70 74 75 79 నుండి 81 85 87 89 92 నుండి 96 99 700 04 10 11 13 17 19 21 నుండి 24 26 29 30 34 35 38 42 43 45 నుండి 53 55 57 నుండి 60 63 64 66 నుండి 68 73 నుండి 77 82 84 85 88 నుండి 90 92 నుండి 94 97 నుండి 99. 800 02 03 07 నుండి 12 14 17 నుండి 20 22 24 25 30 నుండి 32 37 నుండి 46 50 51 60 64 నుండి 71 75 76 78 84 నుండి 86 91 96 98 99 900 02 నుండి 09 12 నుండి 14 16 18 20 24 నుండి 27 29 33 34 37 38 45 48 నుండి 50 53 54 56 57 59 60 62 నుండి 67 69 71 75 76 78 80 84 85 87 89 90 94 97 నుండి 99

1000 02 04 06 08 09 15 19 29 30 32 33 35 నుండి 39 41 42 43 45 నుండి 48 50 53 నుండి 63 66 68 70 71 73 75 76 78 79 80 86 88 90 నుండి 96 98 99 100 02 05 నుండి 08 11 14 నుండి 16 18 24 నుండి 29 32 33 35 36 38 40 41 45 48 50 51 53 61 63 65 నుండి 67 69 70 72 74 76 నుండి 79 81 నుండి 84 86 నుండి 90 92 93 95 నుండి 98 200 01 02 08 నుండి 13 15 16 18 25 27 29 నుండి 31 33 34 37 నుండి 42 44 47 48 51 53 57 58 63 66 69 72 74 76 80 81 83 84 86 89 94 97 99 303 06 10 11 13 15 17 18 22 23 25 28 29 31 32 35 నుండి 37 45 నుండి 47 51 నుండి 54 56 నుండి 61 63 68 70 72 74 నుండి 76 81 82 84 నుండి 86 88 నుండి 90 92 93 95 నుండి 97 99 400 నుండి 03 07 నుండి 09 14 16 నుండి 19 23 28 29 34 36 37 39 40 43 47 నుండి 53 56 60 61 63 72 74 75 77 నుండి 82 85 87 నుండి 91 93 94 96 నుండి 99 501 02 05 07 10 నుండి 16 19 20 22 23 25 27 నుండి 33 35 నుండి 37 41 50 53 55 58 59 61 62 64 69 నుండి 72 74 75 77 78 84 నుండి 87 89 నుండి 93 95 96 99 600 01 02 07 నుండి 13 15 నుండి 20 22 24 26 30 నుండి 35 38 నుండి 40 43 46 47 55 56 62 66 69 73 74 76 77 79 83 84 86 87 93 94 701 02 03 05 06 08 11 13 15 17 19 21 22 25 నుండి 30 32 నుండి 37 39 40 42 44 నుండి 47 49 నుండి 54 56 58 62 63 64 66 67 72 73 74 76 77 79 82 నుండి 89 92 93 95 నుండి 99 800 01 04 05 06 08 10 11 12 14 15 17 20 21 22 24 నుండి 27 29 నుండి 34 36 37 38 40 నుండి 43 45 46 48 49 51 52 53 60 63 64 66 67 75 78 80 82 84 85 86 88 89 90 92 93 94 97 98 99 900 03 నుండి 12 14 16 19 20 23 24 26 30 32 35 38 42 నుండి 45 49 50 53 54 57 58 65 71 77 79 80 83 నుండి 85 89 నుండి 92 94 95 98

2000 02 05 నుండి 09 13 17 నుండి 25 27 నుండి 29 31 33 34 36 37 39 42 నుండి 46 49 50 53 55 నుండి 59 65 నుండి 67 69 71 75 79 80 85 నుండి 93 95 99 100 నుండి 02 07 11 12 14 15 17 18 20 21 23 27 28 30 31 33 35 38 నుండి 41 43 45 46 49 నుండి 51 55 60 64 65 68 నుండి 76 78 80 నుండి 84 87 నుండి 92 94 95 99 201 04 08 10 11 16 నుండి 18 20 21 23 నుండి 26 29 30 35 37 నుండి 41 43 నుండి 46 48 50 52 56 58 59 61 64 66 69 72 74 77 78 80 82 83 86 87 89 92 నుండి 95 97 98 301 04 05 07 10 13 నుండి 16 20 23 25 27 29 32 34 40 43 46 47 53 66 70 నుండి 72 83 84 87 89 91 92 95 నుండి 97 400 నుండి 05 09 10 14 15 18 నుండి 20 31 32 34 35 38 40 42 44 45 47 నుండి 49 52 నుండి 54 57 నుండి 61 63 నుండి 66 68 70 నుండి 76 70 నుండి 87 89 90 94 95 510 12 20 నుండి 24 26 27 29 30 33 34 40 43 నుండి 46 48 నుండి 53 55 57 నుండి 61 65 66 68 నుండి 73 82 84 85 87 నుండి 89 92 నుండి 94 98 99 603 07 నుండి 10 12 13 16 17 19 23 నుండి 25 42 54 55 57 71 75 77 80 81 83 85 93 95 97 700 01 05 06 09 10 13 16 19 20 28 29 32 33 36 38 47 నుండి 49 51 నుండి 55 59 నుండి 61 63 65 నుండి 67 69 72 73 76 79 నుండి 83 93 94 97 నుండి 99 801 03 04 06 07 09 13 16 18 నుండి 23 26 27 29 నుండి 31 36 37 40 43 44 49 నుండి 51 53 నుండి 56 58 60 61 63 నుండి 65 69 నుండి 72 74 నుండి 76 82 83 85 88 నుండి 92 98 901 నుండి 03 05 17 18 23 నుండి 27 31 నుండి 33 37 నుండి 41 44 46 48 49 57 నుండి 59 63 66 నుండి 73 75 నుండి 78 81 నుండి 84 86 88 నుండి 92 94 నుండి 98

3002 నుండి 08 12 నుండి 24 26 నుండి 29 31 నుండి 33 39 42 44 నుండి 46 50 నుండి 52 55 56 62 63 నుండి 71 74 76 నుండి 78 84 నుండి 86 90 91 93 నుండి 97 99 103 04 06 నుండి 10 12 నుండి 17 19 20 21 24 29 నుండి 32 34 39 నుండి 42 44 47 నుండి 50 52 53 55 నుండి 61 63 నుండి 65 67 69 74 నుండి 78 81 నుండి 85 87 91 నుండి 93 95 నుండి 98 202 03 05 07 08 14 15 17 నుండి 19 21 నుండి 27 29 నుండి 33 35 39 నుండి 43 45 47 49 51 నుండి 54 59 60 61 63 నుండి 78 81 నుండి 84 88 89 91 నుండి 94 96 నుండి 99 300 01 03 నుండి 08 10 11 13 నుండి 25 27 నుండి 37 39 40 42 నుండి 50 52 53 57 59 64 నుండి 66 68 నుండి 73 74 నుండి 76 78 82 84 86 89 నుండి 91 94 95 97 నుండి 99 400 04 05 07 08 14 15 20 24 25 28 29 30 33 40 47 49 50 51 56 57 60 నుండి 63 65 67 69 70 71 79 82 83 85 90 నుండి 94 96 నుండి 99 500 01 03 10 11 12 16 నుండి 20 23 25 26 30 32 36 37 40 నుండి 46 48 53 నుండి 55 60 నుండి 63 65 నుండి 67 71 74 78 84 89 90 93 నుండి 97 602 03 06 08 11 15 21 నుండి 29 32 33 34 37 నుండి 41 45 47 నుండి 51 53 58 59 62 66 67 69 70 71 73 74 75 77 నుండి 90 93 నుండి 97 700 03 04 06 09 11 12 13 15 17 నుండి 20 24 25 28 30 31 33 నుండి 37 40 42 46 నుండి 50 53 59 60 61 63 నుండి 67 69 70 72 74 నుండి 81 83 నుండి 86 90 నుండి 96 98 800 03 04 07 08 10 నుండి 14 16 17 18 20 21 22 24 నుండి 30 32 33 36 38 నుండి 46 51 నుండి 55 59 60 62 64 68 నుండి 76 78 నుండి 88 92 96 నుండి 99 901 నుండి 08 10 13 నుండి 16 18 19 22 నుండి 25 36 38 నుండి 42 46 నుండి 48 50 53 54 60 62 65 67 70 73 76 నుండి 80 86 87 89 90 94 నుండి 97

4001 02 03 05 06 10 11 14 15 17 18 20 21 23 24 25 27 28 30 31 34 36 37 39 41 44 నుండి 51 54 59 60 62 65 66 68 70 73 74 77 79 80 84 86 87 89 91 92 97 102 06 08 13 16 19 23 24 26 27 30 31 35 37 39 నుండి 41 47 48 50 53 నుండి 56 58 59 64 66 67 72 నుండి 78 80 84 85 88 92 93 95 96 98 202 03 05 06 09 నుండి 13 15 16 19 నుండి 21 24 నుండి 27 30 32 35 37 38 43 నుండి 50 52 57 నుండి 63 65 66 68 నుండి 70 74 75 79 81 నుండి 83 85 86 90 92 నుండి 96 99 300 01 03 నుండి 09 11 12 18 20 21 26 నుండి 32 34 నుండి 36 38 నుండి 40 43 46 నుండి 48 50 51 54 నుండి 57 63 68 69 71 73 74 77 82 86 90 నుండి 94 96 99 400 02 నుండి 05 08 14 నుండి 18 24 25 27 29 31 32 36 38 నుండి 40 43 44 45 47 నుండి 50 53 నుండి 60 62 64 నుండి 68 70 71 75 76 78 82 84 97 99 500 01 05 07 09 10 11 13 15 16 17 20 24 26 నుండి 32 34 37 38 41 42 45 46 47 51 54 55 58 59 60 62 65 68 69 70 71 73 74 75 79 81 నుండి 87 89 92 600 01 04 05 08 12 14 15 17 26 29 31 32 33 37 నుండి 40 51 52 57 58 60 61 64 67 68 69 71 74 76 79 83 85 86 88 90 నుండి 94 97 98 99 701 02 05 06 08 09 12 13 15 19 21 నుండి 24 26 28 29 32 నుండి 36 39 41 42 44 45 48 53 నుండి 56 58 60 నుండి 63 66 70 71 73 78 81 83 84 91 95 నుండి 97 99 800 03 నుండి 07 09 నుండి 11 14 22 నుండి 24 27 29 30 32 33 34 నుండి 36 40 45 నుండి 47 49 58 నుండి 61 63 66 71 72 76 నుండి 79 82 87 88 93 నుండి 95.

మౌఖిక పరీక్షలో ప్యాసయి పూర్తిచేసిన వారు: 1158.

లిఖిత పరీక్షలో మాత్రం: 1807

దిగువ సంఖ్యల పరీక్షాలు నిలుపబడినాయి:

769 881 1214 1298 1476 1714 2103 2247 2338 2416 2513 2687 2832 4221 4254.

మౌఖిక పరీక్ష

రాష్ట్రభాషా ప్రవీణ ప్రథమ-ద్వితీయ భాగాలలో ఉత్తీర్ణులయిన వారికి మౌఖిక పరీక్ష మే 21 న జరుగుతుంది. ఇదివరకు ప్రకటించినట్లు మే 31 న కాదు.

విజయవాడలో విదేశ వనితల వీణా వాద్య గోష్ఠి

విజయవాడ, ఏప్రిల్ 2

మేరీహాల్డ్ గియార్‌కాల్ట్ (ఫ్రాన్స్) రయానా గ్లాడెన్ (అమెరికా) తమ అధ్యాపకులు శ్రీ మొక్కపాటి నాగేశ్వరరావుగారితో కలసి నిన్న రామమోహన్ లైబ్రరీహాలులో వీణా వాద్య గోష్ఠి జరిపారు. విదేశీ స్కాలర్‌షిపుల క్రింద ఈ ఫ్రెంచి, అమెరికన్ మహిళల్దరు మద్రాసులో శ్రీ నాగేశ్వరరావుగారు నెలకొల్పిన కర్నాటక సంగీత శిక్షణా సంస్థలో వీణ నభ్యసించుచున్నారు. శిక్షణ ప్రారంభించికొద్దికాలమే అయినప్పటికీ కర్నాటకధాటీనివర్కుగా అలవర్చుకొన్నారు. భారతీయ వనితలవలెనే వీరు వస్త్రాలంకరణ, కేశాలంకరణ గావించుకొని సుమారు 2½ గంటలసేపు శ్రోతలను ఆనందింపజేశారు.



అట్లాస్ సైకిలు ఫ్యాక్టరీలో ప్రొసిషన్ ఆటోపటి ఎలా పనిచేస్తుందో జనరల్ మేనేజరు శ్రీ బళాంబర్ దాస్ కపూర్, విదేశ వ్యవహారాల శాఖ మంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్‌కు వివరిస్తున్న దృశ్యం.

అధికధరలకు నిరసనగా ప్రదర్శనలు

కలకత్తాలో అన్ని అతివాద పక్షాల నాయకత్వాన ఏర్పాటు

కలకత్తా, ఏప్రిల్ 27

ప్రతిరోజూ ఉపయోగించే అత్యవసర వస్తువుల ధరలు తిరిగి కొత్తగా పెరుగుతున్నందుకు, ఏప్రిల్ 27 వ తేదీనుండి ఐక్య ట్రాంటెక్కెట్లధరలు పెంచుతున్నందుకునిరసనగానేడు అతివాద పార్టీల ఆధ్వర్యాన ప్రజా సమూహం ఉద్వేగంపుగా నేడు రాజభవనం వద్ద ప్రదర్శనం చేసింది.

కమ్యూనిస్టు పార్టీ, రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ, రివల్యూషనరీ కమ్యూనిస్టు పార్టీ, సోషలిస్టు యూనిటీ సెంటర్, బోల్షివిక్ పార్టీ, ఫార్వర్డు బ్లాక్ (మార్క్సిస్టు), వర్క్ర్సు పార్టీలు యీ ప్రదర్శనను ఏర్పాటు చేశాయి.

ఈ ఉద్యోగింపును రాజభవనం వద్ద పోలీసులు ఆపివేశారు. ప్రతినిధివర్గాన్ని మాత్రం లోనికి పోనిచ్చారు.

గవర్నరు నగరంలో లేనందున విజ్ఞప్తి పత్రాన్ని ప్రతినిధివర్గం డిప్యూటీ కార్యదర్శికి అందజేశారు.

ధరల పెరుగుదల అరికట్టటంలో ప్రభుత్వం వెంటనే తన విధానాన్ని నిర్ణయించుకోవటంలో గవర్నర్ తన అధికారాన్ని ఉపయోగించాలని ఆ విజ్ఞప్తి పత్రంలో కోరారు.

పశ్చిమ బెంగాల్ ప్రజలు మోయలేని పన్నుల బరువుతోనూ, పెరుగుతున్న జీవన ప్రమాణంతోనూ నిరంతరం బాధపడుతున్నారనీ, ఆ దుర్వలన బియ్యం, చేపలు, యితర జీవితావసర వస్తువుల ధరలు వెంటనే ప్రభుత్వం నిర్ణయించేటట్లు చూడాలని గవర్నరును ఆ పత్రంలో విజ్ఞప్తిచేశారు.

ఆహారధాన్యాలు, అత్యవసర వస్తువుల వ్యాపారాన్ని ప్రభుత్వం చేపట్టాలనీ, బియ్యం మిల్లుల పరిశ్రమను జాతీయం చేయాలనీ, కంట్రోలు ధరలకు బియ్యం, యితర ఆహార పదార్థాలు సరిపడా సరఫరా చేయాలనీ కూడా డిమాండ్ చేశారు.

పరిపాలనా సంస్కరణల కమిటీ పరిశీలించే అంశాలు

హైద్రాబాద్, ఏప్రిల్ 27

ఆంధ్రప్రభుత్వం నియమించిన పరిపాలనా సంస్కరణల కమిటీ క్రింది విషయాలను పరిశీలించి వాటిపై నివేదిక తయారు చేస్తుంది.

1. ప్రస్తుత పరిపాలన యంత్రాంగం ఎలా పనిచేస్తుంది సమీక్షించి, సంక్షేమ రాజ్యంలో ప్రజాతంత్ర ప్రభుత్వం నిర్వహణకు ఇది ఎంత వరకు తగివున్నదో అంచనవేయాలి. పొదుపు ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకొని, దాని సమర్థతను పెంచడానికి, యంత్రాంగాన్నింకా మెరుగు పరచడానికి తీసుకోవలసిన చర్యలను సూచించాలి.

2. సచివాలయం వివిధ ప్రభుత్వశాఖల చర్యలను పరిశీలనచేసి, ప్రభుత్వ బాధ్యతల నిర్వహణ పునర్వ్యవస్థీకరణ ఎలా జరగాలో సూచించాలి.

3. అన్ని స్థాయిలలోనూ బాధ్యతను, చొరవను పెంచొంచే దృష్టితో అధికార వికేంద్రీకరణకు ప్రభుత్వ కార్యకలాపాలను జాప్యం లేకుండా నిర్వహించేందుకు తగిన చర్యలనుసూచించాలి. ముఖ్యంగా సచివాలయం వివిధ ప్రభుత్వ శాఖాధికారులు నిర్వహించవలసిన కార్యకలాపాలను నిర్వచించాలి.

4. జిల్లా స్థాయిలో వివిధ శాఖల కార్యకలాపాల మధ్య ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయం మధ్య, స్థానిక సంస్థలమధ్య సమన్వయం నెలకొల్పడానికి తీసుకో వలసిన చర్యలు సూచించాలి.

5. ప్రభుత్వ కార్యాలయాల్లో పౌర సంబంధం విభాగం తగిన విధంగా వున్నదో లేదో పరిశీలించి ప్రజలకు ప్రభుత్వ కార్య నిర్వాహక విభాగాలమధ్య సంబంధాలు అవరోధాలు పెంపొందించేందుకు తీసుకోవలసిన చర్యలను సూచించాలి.

6. ప్రజలనుండి వచ్చే విజ్ఞాపనలు, విజ్ఞప్తులు మొదలగు వాటిపట్ల అధికారులు శ్రద్ధ వహించడానికి చర్యలను సూచించాలి.

7. అన్ని స్థాయిలలోను, లంచగొండితనం తదితర అవినీతిని అరికట్టడానికి చర్యలను సూచించాలి. ముఖ్యంగా రోజువారీ ప్రభుత్వ కార్యకలాపాల నిర్వహణ పద్ధతుల మూలంగా అవినీతికి అవకాశాలు ఏమేరకుంటాయో కలుగుచున్నవో పరిశీలించి యీ సూచనలు చేయాలి.

8. ప్రజలను ఇప్పటికన్న సమర్థవంతంగా జాగరూకులను చేయడానికి, పరిపాలన యంత్రాంగాన్ని సర్వత్ర మెరుగుపరచడానికి తీసుకోవలసిన చర్యలను సూచించాలి.

చిదంబరంలో సభలూ - సమావేశాలపై పోలీసులు కొన్ని ఉత్తర్వులు జారీచేశారు.

గాలిలో తేలుతున్నట్లే వుంటుంది

అట్లాస్
సైకిలు
దృఢమైనవి మరియు వేగంగా పోవును.
పట్టుకాలము పట్టునట్లు అందమైనపెయింటింగ్‌తో సర్వాంగసుందరముగా తయారు చేయబడినవి.
అట్లాస్ సైకిళ్లు తేలికగా ప్రయాణం చేయబడుటకు వుంటాయి.
క్షామకాలములోనే ఎక్కువమైళ్లు పోగలదు.

అట్లాస్ ఈనాటి అందమైన సైకిళ్లలో ఒకటి
ది అట్లాస్ సైకిల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, సోనాపేట - ఢిల్లీపద్ద.
కాంటీన్ స్టోర్సు డిపార్టుమెంటు ద్వారా సైనికులకు సైకిళ్లు సప్లయిదార్లు.

అడుగుదల నివారించి ప్రత్యేకమైన రబ్బరు మిశ్రమంతో తయారు చేయబడినది మేన్స్‌ఫీల్డ్ మల్టీ మైలర్ కాగా అది చాలా ఎక్కువ మైళ్లు ప్రయాణం చేయగలదు.
దిట్టంగా వున్నదాని సోల్డర్ చూడండి! ఇది టైర్ దృఢతర శక్తిని, వేడి ఎక్కకుండా వుండడాన్ని సూచిస్తుంది.
ఎక్కువ బరువుతో వేడి ఎక్కకుండా ఎక్కువ దూరం ప్రయాణం చేయడమేగాక, మళ్లీ మళ్లీ రీట్రెడ్ చేసిన ఆకారాన్ని గాని దృఢతర శక్తినిగాని కోల్పోవని టైర్, మల్టి మైలర్‌నే అడగండి.
గట్టి ట్రెడ్, అదనపు శక్తికి టైలాన్ కార్డ్ బాడి కలిగి వున్న హైబార్‌కూడా కలదు.

MRF
మద్రాస్ రబ్బర్ ఫ్యాక్టరీ లిమిటెడ్
టైర్ల ఉత్పత్తిలో 50 ఏళ్ల అనుభవము కలిగివుండి అమెరికాలోగల మేన్స్‌ఫీల్డ్ టైర్ అండ్ రబ్బర్ కంపెనీ సహకారంతో నడుస్తున్న సంస్థ.

ఎక్కువ రీట్రెడ్‌లు చేయడానికి
మేన్స్‌ఫీల్డ్

83-MRF-12 TG

సంపాదకవర్గం: కాట్రగడ్డ రాజగోపాలరావు (అధ్యక్షులు) ఏటుకూరి బలరామమూర్తి, తుమ్మల వెంకటరామయ్య. విశాలాంధ్ర విజ్ఞానసమితి తరపున ఎడిటర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు. స్వతంత్ర అర్టు ప్రింటర్స్, విజయవాడ-4.